దేహం పైమచ్చలు
దేశంలోని కులాలు
సంకుచిత భావాల
సామాజిక గళాలు.
ఆర్థికంగా శిథిలమైన
అస్తిత్వం వదలవు
అభ్యున్నతి ఆధునికం
అడుగులేస్తూ కదలవు

చురక

-వేల్పుల నారాయణ
9440433475

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

హైదరాబాద్, జనవరి 13: తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడి కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. సకల జన హితానికి, ప్రగతి పథానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు.

హైదరాబాద్ ఆదివారం 14-1-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:128 పేజీలు:6 వెల: రూ.1/-

నూతన పారిశ్రామిక కారిడార్ ప్రతిపాదనను ఆమోదించండి.. పీయూష్ గోయల్‌కు సీఎం రేవంత్ వినతి

హైదరాబాద్, జనవరి 13: హైదరాబాద్ వయా మిర్యాలగూడ -విజయవాడ నూతన పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతులు మంజూరు చేయాలని కోరారు. కేంద్రం తుది అనుమతులు మంజూరు చేస్తే రాష్ట్రానికి రూ.2,300కోట్లు విడుదలవుతాయన్నారు. కేంద్రమంత్రి గోయల్‌తో సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయన కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో ప్రాధాన్య అంశంగా ఫార్మా సిటీని గత ప్రభుత్వం ప్రతిపాదించిందని, దాన్ని ఉపసంహరించుకొని నూతన ప్రతిపాదనలు పంపేందుకు అనుమతించాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌కు నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ఐడీ) మంజూరు చేసిందని, నాటి కేంద్ర మంత్రి ఆనంద్ శర్మ దానికి శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గోయల్‌కు గుర్తు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్ఐడీని విజయవాడకు తరలించారని, ఈ నేపథ్యంలో తెలంగాణకు ఎన్ఐడీ మంజూరు చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు మెగా లెదర్ పార్క్ మంజూరు చేసిందని కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి అన్నారు.

కరీంనగర్, జనగాం జిల్లాల్లో లెదర్ పార్క్ ఏర్పాటుకు అవసరమైన భూములున్నాయని, కేంద్ర ప్రభుత్వం మెగా లెదర్ పార్క్ మంజూరు చేస్తే వెంటనే భూమి కేటాయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఇది మంచి ప్రతిపాదన అని, ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ కేంద్ర మంత్రి సమావేశంలో పాల్గొన్న కేంద్ర అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం మిత్ర పథకంలో భాగంగా వరంగల్‌లోని మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు బ్రౌన్ ఫీల్డ్ హోదా ఇచ్చిందని, దానికి గ్రీన్‌ఫీల్డ్ హోదా ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం అభ్యర్థించారు. బ్రౌన్‌ఫీల్డ్ నుంచి గ్రీన్ ఫీల్డ్‌కు మార్చితే పార్క్‌కు గ్రాంట్ల రూపంలో అదనంగా రూ.300 కోట్ల నిధులు వస్తాయని, ఇది అక్కడి పరిశ్రమలకు ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

టెక్నికల్ టెక్స్‌టైల్స్ (బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు, కన్వేయర్ బెల్టులు, ఎయిర్ బ్యాగ్‌లు తదితరాలు) టెస్టింగ్ సెంటర్ల ఏర్పాటుకు సుముఖంగా ఉన్నామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ విషయంలో తెలంగాణ ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసినందున రాష్ట్రానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ టెక్నికల్ టెక్స్‌టైల్/టెస్టింగ్ సెంటర్ మంజూరు చేయాలని కోరారు. తెలంగాణకు జాతీయ చేనేత సాంకేతిక కేంద్రం (ఎఎఉఱ) మంజూరు చేయాలని కేంద్రమంత్రి గోయల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో ఏడు చేనేత క్లస్టర్స్ ఉన్నాయని, ఐఐహెచ్ మంజూరు చేస్తే నేత కార్మికులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఆదాయాలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

ఐఐహెచ్‌టీ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి కేంద్రానికి రాష్ట్రానికి రావాల్సిన నిధులు విడుదల చేయాలని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సీఎం కేంద్ర మంత్రిని కోరారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు కేంద్ర మంత్రి అభినందనలు తెలిపారు. సమావేశంలో కేంద్ర పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి బాలాజీ, కేంద్ర జౌళిశాఖ అదనపు కార్యదర్శి రోహిత్ కన్సల్, రాష్ట్ర జౌళి, చేనేత శాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్, ఢిల్లీ తెలంగాణ భవన్ ఓఎస్డీ సంజయ్ జాజు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

రాజ్‌భవన్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

-పాయసం వండిన తెలంగాణ గవర్నర్ తమిళసై



హైదరాబాద్ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్):రాజ్‌భవన్‌లో సంక్రాతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇవాళ ఉదయం గవర్నర్ తమిళసై .. పాయసం వండారు. కట్టెల పొయ్యిపై ఆమె ఆ వంటకాన్ని తయారు చేశారు. దేశ, తెలుగు ప్రజలకు ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడిపై ఇవాళ ఓ పాటను రిలీజ్ చేయనున్నట్లు ఆమె చెప్పారు.

ప్రధాని మోదీని భేటీ అయ్యేందుకు ఆమె ఢిల్లీకి వెళ్తున్నారు. హైదరాబాద్: తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఇవాళ ఆమె హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో భోగి వేడుకల్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆమె కుండలో పాయసం వండారు. దేశ, తెలం గాణ ప్రజలకు గవర్నర్ తమిళసై సంక్రాంతి, భోగి శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఇది వ్యక్తిగతంగా ప్రత్యేకమైన పొంగల్ అని పేర్కొన్నారు. ఎందుకంటే చిరకాల స్వప్నం రామ మందిర నిర్మాణం పూర్తి అయినట్లు చెప్పారు. శ్రీరాముడిపై హిందీతో పాటు తెలుగు భాషలో ఓ పాటను రిలీజ్ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఏడాది కూడా సౌభాగ్యంతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆమె ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇది వికసిత భారత్ అని ఆమె పేర్కొన్నారు. గవర్నర్ తమిళసై శుక్రవారం పుదుచ్చరి రాజ్‌నివాస్‌లో పొంగల్ వేడుకల్ని నిర్వహించారు. ఈ రోజు సాయంత్రం గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ ఢిల్లీకి వెళ్తున్నారు. రేపు ప్రధానమంత్రి మోదీ, హోమ్ మినిస్టర్ అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ లతో అపాయింట్మెంట్లు ఖరారయ్యాయి.

గత పాలనలో సాగునీటిపై ఖర్చు ఎక్కువ..ఫలితం తక్కువ -మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, జనవరి 13: నీటి పారుదల శాఖలో గత పాలకులు అప్పులు ఎక్కువ చేశారని, . అందుకు తగిన ఫలితం రాలేదని నీటి పారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇప్పుడు అవసరమైన నిధులు వ్యయం చేసి కొత్త ఆయకట్టు సృష్టించాలని అధికారులను ఆదేశించారు. జలసౌధలో నేడు నీటి పారుదల శాఖపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది కొత్త ఆయకట్టు కు సాగునీరు అందించే ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏడాది చివర నాటికి కొత్తగా 4.5 నుంచి ఐదు లక్షల ఎకరాలకు నీరందించే విదంగా ప్రాజెక్టుల పనులు వేగవంతం చేస్తున్నట్టు అధికారులు వివరించారు.

కొత్తగా ప్రాజెక్టులలో నీరందించే విషయంలో అడ్డంకులన్నీ అధిగమించి నకాలంలో నీరందించాలని సూచించారు. రాబోయే జూన్ నాటికి కొత్త ఆయకట్టు ఇచ్చే ప్రాజెక్టులు, ఏడాది చివర నాటికి కొత్త ఆయకట్టు ఇచ్చే ప్రాజెక్టు లపై పనులు వేగవంతం చేయాలన్నారు. కృష్ణ, గోదావరి బేసిన్ లలో సుమారు 18 ప్రాజెక్టులలో పలు ప్యాకేజల కింద ఈ ఏడాది చివర నాటికి నీరందిస్తామన్నారు. రాబోయే 5 ఏళ్లలో ఏ ప్రాజెక్టులలో కొత్త ఆయకట్టు ఎంత ఇస్తున్నామో సమాచారం సిద్ధం చేయాలని కోరారు..

కొత్త ఆయకట్టుకు నీరు ఇచ్చే విషయంలో ఉన్న ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కొత్త ఆయకట్టు కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుంథని నియోజక వర్గానికి నీరందించే పనులు చేపట్టాలన్నారు. రాబోయే వేసవి కాలంలో రాష్ట్రంలో చెరువుల పూడిక కార్యక్రమాలు, జంగిల్ కటింగ్ చేపట్టాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి వర్షాకాలం లోపు అన్ని చెరువుల పనులు పూర్తవ్వాలని కోరారు.

ఐడిసి పరిడిలో ఉన్న అన్ని చిన్న ఎత్తిపోతల పథకాలు పూర్తిస్థాయిలో పని చేసే విదంగా చర్యలు చేపట్టాలన్నారు. గత పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో చేసిన తప్పిదాలపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ ప్రారంభమైందన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ పైన విచారణ కోసం హైకోర్టు చీఫ్ జడ్జి కి లేఖ రాయడం జరిగిందని, . సిట్టింగ్ జడ్జి ని కేటాయించిన వెంటనే విచారణ ప్రారంభమవుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు కోయిన ప్రాజెక్టు నుంచి వంద టీఎంసీ నీరు మనకు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మహారాష్ట్ర కు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే విద్యుత్ ఉత్పత్తి కి సంబందించిన వ్యయం అందిస్తామని సూచించామని తెలిపారు.

టీడీపీ అధినేత చంద్రబాబుతో వైఎస్ షర్మిల భేటీ

-సుమారు 20 నిమిషాల పాటు చర్చ..

- బయటకు వచ్చిన పలు ఆసక్తికర విషయాలు

అమరావతి జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):టీడీపీ అధినేత నారా చంద్రబాబుతో ఏపీ సీఎం వైఎస్ జగన్ సోదరి, కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. సుమారు 20 నిమిషాల పాటు జరిగిన ఈ భేటీలో పలు ఆసక్తికర విషయాలు చర్చకు వచ్చాయి. భేటీ అనంతరం ఏమేం చర్చించారనే విషయాలను వైఎస్ షర్మిల మీడియాకు వెల్లడించారు. ' నా కుమారుడు పెళ్లికి ఆహ్వానించాం.. గతంలో నాన్న వైఎస్ ఆహ్వానం మేరకు చంద్రబాబు మా పెళ్లిళ్లకు వచ్చి ఆశీర్వదించారు. నా కుమారుడు రాజారెడ్డి పెళ్లికి చంద్రబాబును పిలిచేందుకు మాత్రమే వచ్చాను. వేడుకకు హాజరై ఆశీర్వదిస్తానని చెప్పారు. మాకు.. ఆయనకు రాజకీయ సంబంధాలు లేవు, ఉండవు, ఉండకూడదు, ఉండబోవు. మా మధ్య స్నేహపూర్వక వాతావరణమే ఉంది' అని షర్మిల చెప్పుకొచ్చారు. రాజారెడ్డి వివాహానికి చంద్రబాబు కుటుంబాన్ని ఆహ్వానించానన్నారు. చంద్రబాబుకు శుభలేఖ ఇచ్చి పెళ్లికి ఆహ్వానించానే తప్ప ఇందులో ఎలాంటి రాజకీయాలకు తావులేదు. రాజకీయాల గురించి ఎలాంటి చర్చ జరగలేదని వెల్లడించారు.

'వైఎస్ఆర్‌తో చంద్రబాబుకు ఉన్న స్నేహం, అనుబంధం గురించి ఆయన గుర్తు చేశారు. ఇతర నేతలకు పంపినట్లే.. నారా లోకేశ్‌కు కూడా క్రిస్మస్ కేక్ పంపించాను. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు కూడా స్వీట్లు పంపాం. అందులో రాజకీయం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎలాంటి బాధ్యత ఇచ్చినా నిర్వర్తిస్తాను.

ప్రజాలకి ఇచ్చిన ప్రతి హామీ నేరవేరుస్తాం...

-ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్..

-ఘనస్వాగతం పలికిన చింతల్ తాన,అరెపల్లి గ్రామప్రజలు....

రాజన్న సిరిసిల్ల, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): ప్రజాలకి ఇచ్చిన ప్రతి హామీ నేరవేరుస్తాం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..శనివారం వేములవాడ అర్బన్ మండలం చింతల్ తాన, అరెపల్లి గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీలో పాల్గొన్నారు..వేములవాడ ఎమ్మెల్యే గా ఎన్నికై మొదటిసారి గ్రామానికి విచ్చేసిన ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా విజయానికి అహర్నిశలు కృషి చేసిన గ్రామాల ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ముంపు గ్రామాల సమస్యలు అన్ని ఇన్ని కాదు అని ప్రతి గ్రామం సమస్యల మయంగా ఉన్నాయని అన్నారు.. గతనీలో ముంపు గ్రామాల సమస్యలపై పోరాటం చేసిన వాడిగా ఇక్కడి సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉన్నవాడిగా తప్పకుండా ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటానన్నారు.. ముంపు గ్రామాల సమస్యలు నాతోపాటు ప్రభుత్వంలో ఉన్న పెద్దలకి కూడా తెలుసని వారు కూడా మనతోపాటు ఆందోళనలో పాల్గొన్నారని గుర్తు చేశారు.. మీ దయతో ఎన్నికల్లో గెలిచానని,ఈ పదవి ప్రజలకు అంకితం చేస్తున్నానని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మొదట గా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిందని తెలిపారు.రాజీవ్ ఆరోగ్య శ్రీపథకం కింద 10 లక్షల వరకు అమలు చేసమని అన్నారు.. నా గెలుపులో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

రుద్రవరం మిడ్ మానేరు జలశయంలో తెప్పెల పోటీలు

-నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపిన ప్రభుత్వ విప్-ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ముదిరాజ్ మత్స్యకార సంఘం వారి ఆధ్వర్యంలో(మిడ్ మానేరు) శ్రీరాజరాజేశ్వరి జలాశయంలో నిర్వహించిన తెప్పల పోటీలకు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జండా ఊపి ప్రారంభించారు.. పోటీలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రావరం గ్రామ ప్రజలకు,ముదిరాజ్ కులస్తులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి అంటేనే ఆంధ్ర పల్లెటూర్లో కోడిపందాలు,ఎద్దుల పోటీలు గుర్తుకొస్తాయని అయితే వాటిని మైమరిపించేలా అంతే హుషారుగా తెప్పల పోటీలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రుద్రవరం గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ముదిరాజ్ కులస్తులను అభినందించారు..తెప్పల పోటీలను ఇతర రాష్ట్రాల్లో చూస్తుంటాం కానీ ఈ పోటీలను మన ప్రాంతంలో నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు.ఈ పోటీల్లో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వం లభిస్తుందని,విజయం సాధించిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు..సౌకర్యాల ద్వారామత్స్యకారులకు రుణాలు మంజూరు చేస్తున్నామని కావున అందరూ వినియోగించుకోవాలని అన్నారు.. మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు.. వచ్చే సంవత్సరం ఈ తెప్పల పోటీలను అందరం కలసి జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించుకుందాం అన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉరిడి రామ్ రెడ్డి, ఎంపీటీసీ గాలి పెల్లి సువర్ణ స్వామి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, వార్డు సభ్యులు , ముదిరాజ్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సందర్భంగా 30వ డివిజన్లో ముగ్గుల పోటీలు

- ముఖ్య అతిథిలుగా తుమ్మల యుగంధర్, మొహమ్మద్ జావీద్

ఖమ్మం, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): నగరంలో పంపింగ్ వెల్ రోడ్డు నందు 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్వపల్లి శివకుమార్, స్వాతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల కోసం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తుమ్మల యుగంధర్, సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ జావీద్ లు పాల్గొని పోటీలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానోత్సవం చేశారు. అనంతరం వచ్చిన అతిథులను శాలవలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమర్తపు మురళి, నగర గ్రంధాలయ చైర్మన్ ఆర్జీఫ్, కొప్పెర సరిత, లకావత్తు సైదులు, ఉస్మాన్, కీత శీను, కమల, వేణు, అర్వపల్లి అశోక్, సాయి, చల్లా శీను తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ తో విక్రమ్ గౌడ్ భేటీ

హైదరాబాద్, జనవరి 13:హైదరాబాద్ ఇంచార్జ్ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాజీ దివంగత మంత్రి ముఖేష్ గౌడ్ కుమారుడు విక్రమ్ గౌడ్ ఇవాళ భేటీ అయ్యారు. సోమాజిగూడలోని మంత్రి నివాసంలో విక్రమ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో ముఖేష్ గౌడ్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు విక్రమ్ గౌడ్ వెల్లడించారు.

కార్మికులతో కలిసి క్యాంటీన్‌లో టిఫిన్ చేసిన సింగరేణి సీఎండీ

హైదరాబాద్, జనవరి 13: సింగరేణి సీఎండీ బలరాం నాయక్ కార్మికులతో కలిసి క్యాంటీన్‌లో టిఫిన్ చేశారు. ఇటీవలే సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన బలరాం నాయక్.. తొలిసారిగా రామగుండంలో పర్యటిస్తున్నారు. శనివారం ఉదయం జీడీకే-2 బొగ్గ గనిని పరిశీలించిన ఆయన.. క్యాంటీన్‌లో కార్మికులతో కలిసి టిఫిన్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు.

సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ)గా ఎన్ బలరాం ఈ నెల 2న నియమితులయ్యారు. అప్పటివరకు సీఎండీగా ఉన్న ఎన్ శ్రీధర్‌ను ప్రభుత్వం జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి బదిలీ చేసిన విషయం తెలిసిందే.

మృతురాలి కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

రాజన్న సిరిసిల్ల, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): మేడిపల్లి మండల కేంద్ర ఎంపీటీసీ -1 బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు అంకం సాగర్ తల్లి అంకం రాజబాయి మరణించగా, వారి భౌతిక కాయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శనివారం నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పాల్ రెడ్డి, ఎంపీటీసీలు దాసు, రాజేశ్వర్ రెడ్డి, అజిత్ రావు, సర్పంచులు నారాయణ రెడ్డి, సురేష్, అభి, సంపత్ తదితరులు ఉన్నారు.

నేటి కందం- నేటికి అందం

భోగియు మరి సంక్రాంతియు
రాగధులై చెలగి మిగుల రమ్యత గూర్పన్
మూగకు మాటల నొసగెడి
భోగీంద్ర విభూషణుండు భోగముల నిడున్

(14-1-24 భోగి పండుగ)

-రాధశ్రీ
సెల్:9494481210

సర్వీస్ బిఫోర్ సెల్ఫ్' నినాదమే ఊపిరిగా దేశసేవలో భారత ఆర్మీ

(15 జనవరి 'భారత ఆర్మీ దినం' సందర్భంగా)

15 జనవరి 1949 రోజున చివరి బ్రిటీష్ కమాండర్-ఇన్-చీఫ్ జనరల్ ఫ్రాన్సిస్ బుచ్చర్ నుండి భారత తొలి కమాండర్-ఇన్-చీఫ్‌గా ఫీల్డ్ మార్షల్ కె. యం. కరియప్ప భాధ్యతలు చేపట్టిన శుభ వేళకు గుర్తుగా భారత ఆర్మీ 'భారత సేన దినోత్సవం (ఇండియన్ ఆర్మీ డే)' ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఈ పర్వదిన వేడుకలలో భాగంగా ఢిల్లీలోని ఆర్మీ ప్రధాన కార్యాలయం, దేశవ్యాప్తంగా విస్తరించిన అన్ని ఆర్మీ విభాగాల్లో ఘనంగా సాయుధ కవాతులు, ఆధునిక ఆయుధ సంపత్తి ప్రదర్శనలతో పాటు 'ఇండియా గేట్ - అమర్ జవాన్ జ్యోతి' వద్ద దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు శ్రద్ధాంజల గటించడం పరిపాటిగా మారింది. 76వ ఆర్మీ డే-2024 ఉత్సవాల్లో భాగంగా వీరత్వం, అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు సాహస పురస్కారాలు (గాలంట్రీ ఆవార్డ్స్) ప్రదానం చేయడం, అసాధారణ సేవలు అందించిన భారత వీర సైనికులను గుర్తించడం సముచితంగా ఉంది.

దేశం ఎదుర్కొన్న సరిహద్దు పోరాటాలు, యుద్ధాలు, ఉగ్రవాదుల చొరబాట్లు, అంతర్గత ఘర్షణల్లో తమ అమూల్య ప్రాణాలను అర్పించిన భరతమాత ముద్దు బిడ్డలను గుర్తు చేసుకోవడం, శ్రద్ధాంజలి ఘటించడం, అమర జవాన్ల కుటుంబాలకు నీడగా ఉంటూ చేయూత ఇవ్వడం లాంటి పలు దేశ భక్తి కార్యక్రమాలను విధిగా పౌర సమాజం నిర్వహించాలి.

భారత సైనిక దళం:

క్రీస్తుకు పూర్వం 3300 - 1300 మధ్య కాలంలోనే భారత దేశం మిలటరీ సామర్థ్యాలను కలిగి ఉన్నది. అలెక్జాండర్ కాలం నుంచి మౌర్య, శాతవాహన, గుప్త, విజయనగర, చాళుక్య, చోళ రాజ్యాలు అవసర సమయాల్లో సైనిక బలగాలను వినియోగించడం జరిగింది. మొఘల్స్ కాలంలోనే ఆసియాలో యుద్ధాలు జరగడం, బ్రిటీష్ భారతంలో ఈస్ట్ ఇండియా కంపెనీ మిలటరీ బలగాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం, భారత ప్రాంతీయ రాజులను ఓడించడంలో ఆర్మీ పాత్ర ఉన్నది. మె?దటి ప్రపంచ యుద్ధంలో ఒక మిలియన్ భారత సైన్యం పాల్గొనడం, 90,000 వరకు అమరత్వం పొందడం చూశాం. 1946లో స్వాతంత్ర్యం కోసం సిపాయిల తిరుగుబాటుతో పాటుగా పలువురు దేశభక్తిగల సైనికుల పదవి విరమణలు తృణప్రాయంగా జరిగాయి.

ఆధునిక అభేద్య భారత సేన:

భారత స్వాతంత్ర్యానంతరం 15 జనవరి 1949న దేశ ఆర్మీ మన అదీనంలోకి వచ్చింది. 1962లో ఇండో-చైనా యుద్ధం, 1947-48, 1965 మరియు 1971లో ఇండో-పాక్ యుద్ధాలతో పాటు 1999లో కార్గిల్ యుద్ధం లాంటివి భారత ఆర్మీ సత్తాను చాటాయి. 'సర్వీస్ బిఫోర్ సెల్ఫ్' అనే ఆదర్శ నినాదంతో భారత ఆర్మీ దేశ సమగ్రత, భద్రత, బాహ్య అంతర్గత శాంతి స్థాపనలో అద్వితీయ సేవలను అందిస్తున్నది. అత్యాధునిక భారత ఆర్మీకి చేదోడు వాదోడుగా నావికా, వైమానిక దళాలు దేశ రక్షణలో అసాధారణ సేవలను అందిస్తున్నాయి. భారత రాష్ట్రపతి సుప్రీమ్ కమాండర్‌గా భారత త్రివిధ దళాలు నిరంతరం దేశ సరిహద్దులను కాపాడడంలో చైనా, పాకిస్థాన్ లాంటి సరిహద్దు దేశాల కుటిల యత్నాలకు ధీటైన సమాధానాలు ఇవ్వడంలో తమ సత్తాను చాటుతూనే ఉన్నాయి. 01 ఏప్రిల్ 1895న బ్రిటీష్ ఇండియన్ ఆర్మీ, 26 ఫిబ్రవరి 1950న పూర్తి స్థాయిలో ఇండియన్ ఆర్మీ ఏర్పాటు చేయబడ్డాయి. నేడు ఇండియన్ ఆర్మీలో 12.37 లక్షల సైనిక సిబ్బంది, 9.6 లక్షల రిజర్వ్ బలగాలు ఎల్లవేళల సిద్ధంగా ఉన్నాయి. ఆర్మీ ఏవియేషన్ కోర్‌లో 315 ఏయిర్ క్రాఫ్టులు, ధృవ/చేతక్/ఛీతా హెలీకాప్టర్లు, అర్జున/అభయ్/టాటా కెస్ట్రెల్ ట్యాంకులు, అగ్ని/ క్రూజ్/ప్రహార్/శౌర్య/నాగ్ లాంటి క్షిపణులు, యుద్ధ క్షేత్ర వాహనాలు, గన్స్ లాంటి అనేక అత్యాధునిక ఆయుధ సంపత్తితో శత్రు దేశాల వెన్నులో వణుకు పట్టిస్తున్నాయి.

భరత మాత సేవలో ప్రాణాలను సహితం తృణప్రాయంగా అర్పించే అత్యంత ధైర్యసాహసాలు కలిగిన భారత సేనల సేవలు అనిర్వచనీయం, అభినందనీయం. భారత సైనికుల అద్వితీయ పోరాట పటిమను ప్రస్తుతిస్తూ, వారి అనితరసాధ్య సాహస జీవితాలను ఆదర్శంగా తీసుకుంటూ, ప్రతి భారత పౌరుడు గుండెల నిండా దేశభక్తిని నింపుకుంటూ, మనసార 'జై జవాన్ ; జై కిసాన్' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా, శత్రువుల గుండెలు అదిరి చెదిరేలా నినదిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

మోదీ పాలనలో భారతదేశం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది: ఆర్ కె సింగ్

న్యూఢిల్లీ, జనవరి 13:ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమర్థ పరిపాలన ఫలితంగానే బలమైన 5 ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నేడు దేశం నిలిచిందని, అతి త్వరలో 3 వ అతి పెద్ద ఆర్థిక శక్తిగా అవతరించనుందని కేంద్ర విద్యుత్ మరియు నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్.కె.సింగ్ అన్నారు. బీమా మైదాన్, వాంబే కాలనీ లో జరిగిన వికసిత భారత్ సంకల్ప యాత్ర లో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నేతృత్వంలో పదేళ్ల పాలనలో భారత్ ప్రపంచంలోనే 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా అవతరించిందని, దేశ ఆర్థిక పరిస్థితి మారుతోందని, దాని ప్రతిఫలం ప్రతీ పేదవాడికి చేరువవ్వాలన్నారు.కేంద్ర మంత్రి ఆర్ కె సింగ్ కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కు చెందిన సమాచార డిజిటల్ వాహనాన్ని వీక్షించారు.కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో సాధించిన ప్రగతిని ఆయన వివరించారు.కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలు, లబ్ధిదారుల విజయగాథను 'వికసిత భారత్ సంకల్ప యాత్ర' చెబుతోంది. ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొంది ంచడంతోపాటు పథకం ప్రయోజ నాలను పొందని వారికి అందజేయడమే ఈ డిజిటల్ వాహనం ఉద్దేశమని ఆయన తెలియజేశారు.

80 కోట్ల మందికి ప్రతీ నెలా 5 కిలోల బియ్యం 5 సంవత్సరాల క్రితమే ప్రారంభమైందని, చిన్న వ్యాపారాలు చేసే వారికి ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలు ఇవ్వడం సులభతరం చేసింది మోదీ ప్రభుత్వం.వీధి వర్తకులకు పిఎం స్వానిధి ద్వారా రుణాలు మంజూరు చేసి వారి ఉన్నతికి నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది. సోదరి మణులు కష్ట పడకుండా ఉండాలని పి ఎం ఉజ్వల యోజన ద్వారా వంట గ్యాస్, ఆయుష్మాన్ భారత్ ద్వారా నిరుపేదలకు 5 లక్షల వరకు ఉచితంగా వైద్య సదుపాయం ప్రధాన మంత్రి కల్పించారన్నారు.

గతం లో మన దేశం పై ఎవరైనా దాడి చేస్తే మనం మౌనంగా ఉండే వాళ్ళం, కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. వారి దేశాలలోకి చొచ్చుకుపోయి మరీ దాడి చేస్తున్నాం.

కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రతి పథకం ప్రతీ ఇంటికి చేరుకోవాలనే లక్ష్యం తో మోదీ గ్యారంటీ వ్యాన్ వికసిత భారత్ సంకల్ప యాత్ర ద్వారా అందరికీ చేరుకుంటుంది.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అర్హులైన ప్రతీ ఒక్కరికీ సొంతిల్లు లభిస్తుందని, వివిధ కారణాలతో తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఇల్లు లభించని వారికి సొంతింటి కల నెరవేరేలా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మంత్రి అన్నారు. వాంబే కాలనీ లో ప్రస్తుతం ఉన్న నిర్మాణాల మరమ్మత్తులకు సంబంధించి కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ మంత్రి తో మాట్లాడినట్లు, త్వరలోనే మరమ్మత్తు లు పూర్తయ్యేలా చూస్తానని మంత్రి అంతకు ముందు కేంద్ర ప్రభుత్వ సమాచారంతో కూడిన ఐఈసీ మెటీరియల్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ విభాగాలకు చెందిన స్టాళ్లను సందర్శించారు. వివిధ పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి మరియు ప్రజలు నేరుగా వాటి నుండి లబ్ధి పొందేందుకు ఈ స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి అన్నారు.

భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 (కె-2743) విమాన సమాచారం

న్యూఢిల్లీ, జనవరి 13:2016 జులై 22న బంగాళాఖాతంలో చేపట్టిన ఒక ఆపరేషన్ సమయంలో, భారత వైమానిక దళానికి చెందిన ఒక ఏఎన్-32 విమానం (కె-2743) ఆచూకీ గల్లంతైంది. ఆ విమానంలో 29 మంది సిబ్బంది ఉన్నారు. ఆ విమానం ద సిబ్బంది కోసం విమానాలు, నౌకల ద్వారా తీవ్ర స్థాయిలో వెతికినా ఫలితం దొరకలేదు.

భూ శాస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ', ఏఎన్-32 గల్లంతైన సముద్ర ప్రాంతంలో లోతుగా అన్వేషిస్తోంది. ఇందుకోసం, 'అటానమస్ అండర్ వాటర్ వెహికల్'ను (ఏయూవీ) ఇటీవల మోహరించింది. అత్యాధునిక ధ్వని తరంగాల సాంకేతికతలు, నీటి అడుగున అత్యంత స్పష్టతతో ఫొటోలు తీసే కెమెరాలను ఉపయోగించి 3400 మీటర్ల లోతులో అన్వేషించింది. చెన్నై తీరానికి సుమారు 310 కి.మీ. దూరంలో, సముద్రం అడుగుభాగంలో కొన్ని విమాన శిథిలాలను ఏయూవీ ఫొటోలు తీసింది.

ఆ ఫొటోల్లో ఉన్న శిథిలాలు ఏఎన్-32 విమానాన్ని పోలి ఉన్నాయి. గతంలో, అదే సముద్ర ప్రాంతంలో మరే ఇతర విమానం కూలిపోలేదు. కాబట్టి, ఆ శిథిలాలు ఏఎన్-32 (కె-2743)కి చెందినవిగా భావిస్తున్నారు.ల

ఒడిశా తీరం నుంచి కొత్త తరం ఆకాష్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీవో

న్యూఢిల్లీ, జనవరి 13:'డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్' (డీఆర్‌డీవో), ఈ రోజు ఉదయం 10.30 గంటలకు, ఒడిశా తీరంలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్) నుంచి 'న్యూ జనరేషన్ ఆకాష్' (ఆకాష్-ఎన్‌జీ) క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది.

ఆకాశంలో అతి తక్కువ ఎత్తులో అత్యంత వేగవంతంగా దూసుకెళ్తున్న లక్ష్యంపై క్షిపణిని ప్రయోగించారు. ఆకాశ్ క్షిపణి ఆ లక్ష్యాన్ని విజయవంతంగా ధ్వంసం చేసింది. దేశీయంగా అభివృద్ధి చేసిన రేడియో ఫ్రీక్వెన్సీ సీకర్, లాంచర్, మల్టీ-ఫంక్షన్ రాడార్ ద కమాండ్, కంట్రోల్ ద కమ్యూనికేషన్ వ్యవస్థలతో ఆకాష్ క్షిపణి పని చేస్తుంది.

చాందీపూర్ ఐటీఆర్ ఏర్పాటు చేసిన రాడార్లు, టెలిమెట్రీ, ఎలక్ట్రో-ఆప్టికల్ ట్రాకింగ్ వ్యవస్థల్లో నమోదైన సమాచారం ద్వారా క్షిపణి పనితీరును పర్యవేక్షించారు. డీఆర్‌డీవో, భారత వైమానిక దళం, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సీనియర్ అధికార్లు క్షిపణి ప్రయోగాన్ని వీక్షించారు.

ఆకాశ మార్గం నుంచి అత్యంత వేగంగా దూసుకొచ్చే ముప్పులను అడ్డుకోగల అత్యాధునిక క్షిపణి వ్యవస్థ ఆకాష్-ఎన్‌జీ. ప్రస్తుత పరీక్ష విజయవంతం కావడంతో, వినియోగదారు ప్రయోగాల కోసం దీనిని కేటాయించే అవకాశాలు మెరుగయ్యాయి.రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీవో, ఐఏఎఫ్, పీఎన్ యూలు, పరిశ్రమల విభాగాలను అభినందించారు. క్షిపణి వ్యవస్థను విజయవంతంగా అభివృద్ధి చేయడం వల్ల దేశ వైమానిక రక్షణ సామర్థ్యం మరింత మెరుగుపడుతుందని అన్నారు.

ఆకాష్-ఎన్‌జీ పరీక్షను విజయవం తంగా చేపట్టడంతో రక్షణ శాఖ కార్యదర్శి, డీఆర్‌డీవో ఛైర్మన్ డా.ఎ మీర్ కామత్ కూడా శాస్త్రవేత్తలను అభినందించారు.

ప్రైవేటు బస్సులపై రవాణా శాఖ దాడులు.. 15బస్సులపై కేసులు నమోదు

హైదరాబాద్, జనవరి 13:ప్రైవేటు బస్సులపై రవాణ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అధికారుల ఆదేశాల మేరకు ఎల్బీనగర్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా రోడ్డలపై తిరుగుతున్న 15బస్సులపై కేసు నమోదు చేశారు. నిబంధనలను పాటించకుండా ప్రైవేటు టావెల్స్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, కనీనం ఫైర్ సెఫ్టీని కూడా పెట్టుకోవడం లేదని రవాణా శాఖ అధికారి ఆనంద్ శ్యాంప్రసాద్ తెలిపారు. నిబంధనలను పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సి-డాట్ సందర్శించిన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్

న్యూఢిల్లీ, జనవరి 13:కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ పరిధిలోని టెలికమ్యూనికేషన్స్ విభాగానికి చెందిన ప్రధాన సంస్థ, టెలికాం ఆర్‌ఎడి కేంద్రం అయిన సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి-డాట్)ను ఢిల్లీ క్యాంపస్‌లో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ సందర్శించారు. ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ అన్న దార్శనికతకు అనుగుణంగా దేశ అవసరాలు, రక్షిత టెలికాం పరిష్కారాలను దేశీయంగా అభివృద్ధి చేయడంలో సి-డాట్ చురుకుగా పని చేస్తోంది.

భద్రతా కార్యనిర్వహణ కేంద్ర (నెట్‌వర్క్‌పై అప్పటికప్పుడు మాల్‌వేర్‌ను గుర్తించగల) , కీలక బట్వాడా పరిమాణాన్ని, తదనంతర పరిమాణ క్రిప్టోగ్రఫీ సహా కీలక ఎంటర్‌ప్రైజ్ భద్రతా కేంద్రం (అన్ని అంతిమ బిందువులు/ కేంద్రాలను ఆవరిస్తూ ఒక వాణిజ్య సంస్థకు ప్రమాదకరమైన ముప్పులను దాడులను అప్పటికప్పుడు గుర్తించి తగ్గించడం) కమైన టెలికాం భద్రతా రంగాలటెలికాం వివిధ టెలికాం ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో/ పరిష్కారాలు) పై సి-డాట్ సిఇవి డాక్టర్ రాజ్‌కుమార్ ఉపాధ్యాయ సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్‌కు, సైనిక దళాల సీనియర్ అధికారులకు వివరణాత్మక ప్రెజెంటేషన్ ఇచ్చారు.

4 జి కోర్ ద 4జి ఆర్‌ఎఎన్, 5జి కోర్ ద 4జి ఆర్‌ఎఎన్, సిఎపిని ఉపయోగించి విపత్తు నిర్వహణ పరిష్కారం, ఆప్టికల్ ట్రాన్స్‌పోర్ట్ ద యాక్సెస్ సొల్యూషన్ (పరిష్కారం అందుబాటు), స్విచ్చింగ్ ద రూటింగ్ పరిష్కారం తదితరాలను కూడా చర్చించారు. దీని అనంతరం, వినియోగ సందర్భాలను పట్టి చూపుతూ ఈ పరిష్కారాలకు సంబంధించి ప్రయోగశాల ప్రదర్శనలు జరిగాయి. సి-డాట్ ఇంజినీర్లతో ముచ్చటిస్తూ, ఆధునిక యుద్ధంలో నెట్‌వర్క్ కేంద్రితం నుంచి డాటా కేంద్రితంగా పటం మారుతున్న తరుణంలో భవిష్యత్, అత్యాధునిక సురక్షిత కమ్యూనికేషన్ పరిష్కరాల ఏకీకరణ కోసం సి-డాట్‌కు, భారతీయ సాయుధ దళాల త్రివిధ దళాలకు మధ్య మెరుగైన సమన్విత చర్య అవసరాన్ని నొక్కి చెప్పారు.

భారతీయ సాయుధ దళాలకు అవసరమైన, ఆవశ్యకమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని అత్యాధునిక భద్రతా పరిష్కారాలను అభివృద్ధి చేసేదిశగా సి-డాట్ కట్టుబడి ఉంటుందని సి-డాట్ సిఇఒ డాక్టర్ ఉపాధ్యాయ హామీ ఇచ్చారు.

మన దేశం పరివర్తనలో ఉంది, మనం డిజిటైజేషన్ పథంలో పయనిస్తున్నాం, మన చర్యలన్నీ స్వదేశీకరణ దిశగా ఉన్నాయి అని జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. సి-డాట్ సందర్శన ఒక ఆవిష్కరణం, మన కమ్యూనికేషన్ వ్యవస్థను, సైబర్ స్పేస్‌ను పరిరక్షించగల సామర్థ్యం మన దేశానికి ఉందనే విశ్వాసంతో తిరిగి వెడుతున్నాను, అని జనరల్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.

సిడిఎన్ జనరల్ చౌహాన్ నేతృత్వంలోని మొత్తం రక్షణ బృందానికి సి-డాట్ కృతజ్ఞతలు తెలిపింది, ఉత్సాహాన్ని వ్యక్తం చేసింది. ఈ నిశ్చితమైన అద్భుత విజయంతో మరింత ముందకు తీసుకువెళ్ళేందుకు తన దృఢ నిబద్ధతను పునరుద్ఘాటించింది.

సీఅండ్‌సీ ట్రాక్‌పై తప్పిన ప్రమాదం..నిలిచి ఉన్న మిషన్‌ను ఢీకొట్టిన గూడ్స్ రైలు భోగీలు

కరీంనగర్, జనవరి 13:రైల్వే అండర్ బ్రిడ్జ్ సమీపంలోని క్యారేజ్, వాగన్ ట్రాక్‌పై ప్రమాదం తప్పింది. పెద్దపల్లి జిల్లా రామగుండం రైల్వే అండర్ బ్రిడ్జ్ సమీపంలోని లూప్ లైన్‌లో నిలిచి ఉన్న మిషన్‌ను గూడ్స్ రైలు భోగీలు ఢీకొట్టాయి.

గూడ్స్ రైలు నుంచి లింకు ఊడిపోవడంతో 8 భోగీలు వేరు అయ్యాయి. కిందకు విడిపోయిన భోగీలు వేగంగా వెళ్లాయి. యూటీ మిషన్‌ను ఢీకొట్టడంతో ట్రాక్ ఎండ్ గోడపైకి యూటీ మిషన్ దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో ఆపరేటర్ మిషన్‌లో నిద్రిస్తున్నాడు. అదృష్టవశాత్తు ప్రమాదం నుంచి ఆపరేటర్ బయటపడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

నాలుగేళ్ల తర్వాత స్వగ్రామంలో ఎంపి రఘురామకృష్ణరాజు.. ఘనంగా స్వాగతం పలికిన అభిమానులు..

అమరావతి, జనవరి 13:నాలుగేళ్ల విరామం తర్వాత వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణరాజు ఏపీలో అడుగుపెట్టారు. హైదరాబాద్ నుంచి రాజమండ్రికి విమానంలో చేరుకున్న ఆయనకు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. గజమాలతో ఆహ్వానం పలికారు. భారీ సంఖ్యలో ఎయిర్ పోర్టుకు చేరుకున్న అభిమానులతో ఆ ప్రాంతం కిక్కిరిసి పోయింది. టీడీపీ, జనసేన కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. రఘురాజు అనుకూల నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తి పోయింది.

ఇక రఘురామరాజు కూడా అభిమానులకు ఉత్సాహంగా షేక్ హ్యాండ్ ఇస్తూ ముందుకు సాగారు. రాజమండ్రి నుంచి భీమవరంకు ఆచంట, పాలకొల్లు మీదుగా ఆయన భారీ ర్యాలీగా తన స్వగ్రామానికి తరలివెళ్లారు. ఆయన వెంట వందలాది కార్లు రఘురామరాజును అనుసరించాయి.. ఈ సంక్రాంతిని తన నియోజకవర్గంలో ఆయన బంధుమిత్రులతో కలిసి జరుపుకోనున్నారు.

ఈ సందర్భంగా రఘురామ రాజు మాట్లాడుతూ.. "నాలుగేళ్ల తర్వాత భీమవరం వెళ్లడం సంతోషంగా ఉంది. నేను జైలులో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ అందించిన సహకారం మరవలేనిది. అభిమానులు, తెదేపా, జనసేన నాయకులు చూపిన ప్రేమ మరవలేను. సొంత వారెవరో పరాయి వారెవరో అర్థమవుతోంది. మా నానమ్మ చనిపోయినప్పుడు కూడా నేను మా ఊరు రాలేదు" అని అన్నారు. కాగా, తాను స్వంత ఊరు వెళితే అరెస్ట్ చేసే అవకాశం ఉందని ఆయన హైకోర్టు ఆశ్రయించారు.. ఆయన వాదనలు విన్న కోర్టు ఎంపిని అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశాలు జారీ చేసింది.. దీంతో ఆయన తన ఊరికి నేడు చేరుకున్నారు..

ఎన్‌సిసి రిపబ్లిక్ డే క్యాంప్-2024ని సందర్శించిన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్

న్యూఢిల్లీ, జనవరి 13:నేడు (జనవరి 12, 2024న) ఢిల్లీ కాంట్‌లో ఎన్.సి.సి. రిపబ్లిక్ డే క్యాంప్ -2024ను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ సందర్శించారు. ఎన్.సి.సి. డీజీ లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్‌పాల్ సింగ్ స్వాగతం అందుకున్న తర్వాత, సీడీఎస్ ఎన్‌సిసి సంస్థ యొక్క మూడు విభాగాలు.. ఆర్మీ, నేవీ మరియు ఎయిర్ ఫోర్స్ నుండి తీసిన క్యాడెట్‌లచే ఆకట్టుకునే 'గార్డ్ ఆఫ్ హానర్' ప్రక్రియను సమీక్షించారు. ఆ తర్వాత బిట్స్ ఫిలానీ గర్ల్స్ క్యాడెట్ల అద్భుతమైన బ్యాండ్ ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ మాట్లాడుతూ.. క్యాడెట్‌లు ఆకట్టుకునే 'గార్డ్ ఆఫ్ హానర్', ఆదర్శప్రాయమైన హాజరు మరియు నిష్కళంకమైన డ్రిల్‌ను ప్రదర్శించారని ప్రశంసించారు. 'ఐక్యత ద క్రమశిక్షణ' అనే నినాదానికి కట్టుబడి ఉన్న ఎన్.సి.సి. నిరాడంబరమైన ప్రారంభం నుండి నేడు 17 లక్షల మంది క్యాడెట్‌లతో ప్రపంచంలోనే అతిపెద్ద యూనిఫాం యువజన సంస్థగా ఎదిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ దేశ యువతలో క్రమశిక్షణ, నాయకత్వ, స్నేహ శీలత వంటి లక్షణాలను పెంపొందించడంలో ఎన్‌సిసి చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. జాతి నిర్మాణంలో ఎన్‌సిసి క్యాడెట్‌ల ప్రశంసనీయమైన కృషిని మరియు 'అంతర్జాతీయ యోగా దినోత్సవం', 'హర్ ఘర్ తిరంగ', 'పునీత్ సాగర్ అభియాన్' మరియు ఇతర సారూప్య కార్యక్రమాలలో వారి గణనీయమైన సహకారాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. ఎన్‌సిసి కరిక్యులమ్‌లో కీలకమైన అంశాలుగా ఉన్న క్రీడలు మరియు సాహస కార్యక్రమాలలో ఎన్‌సిసి క్యాడెట్‌ల భాగస్వామ్యం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. సుబ్రొటో కప్ మరియు జవహర్ లాల్ నెహ్రూ హాకీ ఛాంపియన్‌షిప్‌లో ఎన్‌సిసి క్యాడెట్ జట్లు పాల్గొన్న విజయాల గురించి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. మావ్లాంకర్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన ఎన్‌సిసి క్యాడెట్‌లను ఆయన అభినందించారు. ఎన్‌సిసి క్యాడెట్‌లు రాణించేలా కృషి చేయాలని, విజయం, అపజయాల గురించి ఆందోళన చెందకుండా జీవితంలో ఆశాజనకంగా ఉండాలని సూచించారు. మొత్తం 17 ఎన్‌సిసి డైరెక్టరేట్‌లకు చెందిన క్యాడెట్‌లు వివిధ సామాజిక అవగాహన ఇతివృత్తాలను వర్ణిస్తూ తయారు చేసిన 'ఫ్లాగ్ ఏరియా'ను సిడిఎస్ పరిశీలించారు. క్యాడెట్‌లు వారి వారి నమూనాలపై ఆయనకు అవగాహన కల్పించారు. జనరల్‌తో పాటు ఇతర విశిష్ట అతిథులు కూడా ఎన్‌సిసి ఆడిటోరియంలో ప్రతిభావంతులైన క్యాడెట్‌లచే అద్భుతమైన 'సాంస్కృతిక కార్యక్రమం'ని వీక్షించారు.

రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

హైదరాబాద్, జనవరి 13:రోడ్డుప్రమాదంలో దంపతులు మృతిచెందిన ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో చోటుచేసుకుంది. శనివారం ఉదయం షాద్ నగర్ రోడ్డుమార్గంలోని ఫూన్సీమియాగూడ సమీపంలో వేగంగా వచ్చిన ఓ షిఫ్ట్ కారు, ఆటో, బైక్ లు అదుపుతప్పి ఒకదానికొకటి ఢీకొట్టుకుంటూ కల్వర్టులోకి దూసుకెళ్లాయి.

ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు దంపతులు మృతి చెందారు. ఆటో, బైక్ లో వెళ్తున్న పలువురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

చెత్త కుప్పలో అప్పుడే పుట్టిన శిశువు..తల్లిదండ్రుల ఆచూకీ కోసం పోలీసులు

మహబూబ్‌నగర్, జనవరి 13:చెత్తకుప్పలో అప్పుడే పుట్టిన శిశువు లభ్యమైంది. ఈఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలోని తెలకపల్లి మండలం తాళ్లపల్లిలో చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన శిశువును గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకుప్పలో పడేశారు.

శిశువు ఏడుపును గమనించిన స్థానికులు.. తక్షణమే పోలీసులకు, ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందించారు. ప్రాణాలతో ఉన్న మగ శిశువును పోలీసులు నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. శిశువు తల్లిదండ్రుల ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు 5జీ కమ్యూనికేషన్ టెక్నాలజీ కోర్సు ప్రారంభం

అమరావతి, జనవరి 13:ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం 5జీ కమ్యూనికేషన్ టెక్నాలజీ కోర్సును ప్రారంభించింది. తాడేపల్లి ఏపీఎస్ఎస్‌డీసీ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ సలహాదారు చల్లా మధుసూధన్ రెడ్డి, ఏపీఎస్ఎస్‌డీసీ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి మరియు మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ డా.వినోద్ కుమార్ ఈ కోర్సును ప్రారంభించారు.

టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (టీఎస్ఎస్‌సి), జర్మన్ అకాడమీ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేషన్ (డిఏడీబి) సహకారంతో ఏపీఎఎస్ఎస్‌డీసీ ట్రైనింగ్‌తో కూడిన హై-క్లాస్ ఆన్‌లైన్ కోర్సులను అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ యువతకు ప్రపంచ స్థాయి విద్యను అందించడానికి కొత్త మార్గాలను కల్పించి, వేగంగా అభివృద్ధ

ఈశాన్య రాష్ట్రాల్లో ఆయుష్‌కు భారీ ప్రోత్సాహం

న్యూఢిల్లీ, జనవరి 13:ఈశాన్య భారతదేశంలో ఆయుష్ రంగాన్ని ప్రోత్సహించడానికి నాలుగు ప్రధాన కార్యక్రమాలను కేంద్ర ఆయుష్ మరియు ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ప్రారంభించారు. ఈశాన్య ప్రాంతంలో తొలిసారిగా కేంద్ర ఆయుర్వేద పరిశోధనా సంస్థ (సీఏఆర్ఐ)లో ఏర్పాటు చేసిన పంచకర్మ బ్లాక్ ను శ్రీ సర్బానంద సోనోవాల్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ ప్రాంతంలో మొట్టమొదటిసారిగా అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసిన ఫార్మకాలజీ,బయో కెమిస్ట్రీ ల్యాబ్ ను ఆయుష్ మంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారు.

అజారాలో ఏర్పాటు చేయనున్న రీజినల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ హోమియోపతి (ఆర్ఆర్ఐహెచ్) శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి, ఇంటిగ్రేటెడ్ ఆయుష్ వెల్ నెస్ సెంటర్ నిర్మాణానికి వర్చువల్ విధానంలో శ్రీ సర్బానంద సోనోవాల్ శంకుస్థాపన చేశారు.దేశంలో ఇంటిగ్రేటెడ్ ఆయుష్ వెల్ నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి.

ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రసంగించిన శ్రీ సర్బానంద సోనోవాల్ ఆయుష్ రంగం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలు వివరించారు. "దేశంలో ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేయడానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వం సంప్రదాయ వైద్య విధానాలను పునరుద్ధరించింది. ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి, ప్రకృతి వైద్యం, సోవా ఋగ్పాలు వంటి వైద్య విధానాలకు వ్యాధులను నయం చేయగల శక్తి ఉంది. శతాబ్దాల పురాతన చికిత్సలను ఆధునిక వైద్య విధానంలో చేర్చడం అత్యవసరం. దీని ఫలితంగా శక్తివంతమైనసమగ్ర ఆరోగ్య వ్యవస్థ అభివృద్ధి అవుతుంది. దీనివల్ల శారీరక రుగ్మతలు నయం అవుతాయి. మానసిక శాంతి లభిస్తుంది. కొత్తగా అత్యంత ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన కొత్త పంచకర్మ బ్లాక్, ఆయుష్ అత్యాధునిక ప్రయోగశాలలు ఈ ప్రాంతంలో ఆయుష్ ఆరోగ్య సంరక్షణ చర్యలను ప్రజలకు అందిస్తాయి. దీనివల్ల అస్సాం, ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది." అని మంత్రి అన్నారు.

రెండు సంవత్సరాల కిందట 2022 ఫిబ్రవరి 12న గౌహతిలోని సెంట్రల్ ఆయుర్వేద రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఏఆర్ఐ)లో సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో 'పంచకర్మ బ్లాక్', 'ఫార్మకాలజీ అండ్ బయో కెమిస్ట్రీ ల్యాబ్స్' నిర్మాణానికి శ్రీ సర్బానంద సోనోవాల్ శంకుస్థాపన చేశారు. ప్రారంభ కార్యక్రమంలో అస్సాం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి కేశబ్ మహంత, గౌహతి ఎంపీ (లోక్ సభ) క్వీన్ ఓజా; ఎమ్మెల్యే (దిస్పూర్) అతుల్ బోరా; ఎమ్మెల్యే (పశ్చిమ గౌహతి) రామేంద్ర నారాయణ్ కలితా , పలువురు ప్రముఖులు, ఆయుష్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, స్థానిక యంత్రాంగం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఏఆర్ఐలో ఏర్పాటైన ప్రత్యేక పంచకర్మ బ్లాక్ ప్రజలకు సరసమైన ధరలకు ఉత్తమ పంచకర్మ చికిత్సలు అందిస్తుంది. రోగాలను నయం చేయడంలో, ప్రజల జీవన నాణ్యత పెంపొందించడంలో పంచకర్మ పాత్ర పై పరిశోధకులు పరిశోధన చేపడతారు. 9453.30 చదరపు అడు గుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ నూతన భవనంలో పంచకర్మ చికిత్సల శాస్త్రీయతను నిర్ధారించడానికి కార్యక్రమాలు అమలు జరుగుతాయి. ఆయుష్ రంగానికి అవసరమైన పంచకర్మ సాంకేతిక నిపుణులకు శిక్షణ ఇవ్వడానికి ఇక్కడ పంచకర్మ శిక్షణ కోర్సు కూడా అందిస్తారు. .సమర్థవంతమైన పంచకర్మ చికిత్స కోసం కొత్త పంచకర్మ ద్రోణి, బాష్పా స్వేదన యంత్రం (ఆవిరి గది), నాది స్వేదన యంత్రం, సర్వాంగధర యంత్రం, శిరోధార యంత్రం, బస్తీ యంత్రం, నాస్య అప్లికేషన్, అవగహ టబ్, సౌనా చాంబర్ లాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. రూ.7.72 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఈ భవనంలో స్నేహ, స్వేదన గది, శిరోధార గది, బస్తీ రూమ్ వంటి కీలక పంచకర్మ చికిత్సలు అందించేందుకు ప్రత్యేక గదులు ఉన్నాయి. పంచకర్మలో వాడే క్వాత్ తయారీ, బస్తీ ద్రావ్య తయారీ వంటి మందుల తయారీకి మెడిసిన్ ల్యాబ్ ను కూడా ఏర్పాటు చేశారు. పంచకర్మ టెక్నీషియన్ కోర్సు కింద పంచకర్మ టెక్నీషియన్లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక తరగతి గదులకు స్థలం కేటాయించారు. సమర్థవంతమైన పంచకర్మ చికిత్స కోసం కొత్త పంచకర్మ ద్రోణి, బాష్పా స్వేదన యంత్రం (ఆవిరి గది), నాది స్వేదన యంత్రం, సర్వాంగధర యంత్రం, శిరోధార యంత్రం, బస్తీ యంత్రం, నాస్య అప్లికేషన్, అవగహ టబ్, సౌనా చాంబర్ లాంటి కీలక పరికరాలు ఏర్పాటు చేస్తున్నారు.

ఈశాన్య రాష్ట్రాల్లోని ఆయుష్ రంగంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన 'ఫార్మకాలజీ అండ్ బయోకెమిస్ట్రీ లేబొరేటరీస్ 'లో ఆయుర్వేద ఔషధ ప్రామాణీకరణ, భద్రత, సమర్థత మదింపు కోసం సౌకర్యాలు ఉన్నాయి. క్లాసికల్ ఆయుర్వేద ఫార్ములేషన్, ఎథ్నో-మెడిసినల్ ప్లాంట్స్, మొక్కల ఆధారిత చికిత్స విధానాలు అభివృద్ధి చేయడానికి, భద్రతా సామర్థ్యాన్ని ఈ ప్రయోగశాలలు శాస్త్రీయంగా ధృవీకరిస్తాయి. ఈశాన్య ప్రాంతంలో లభించే ఆయుర్వేద మొక్కల నుంచి తక్కువ ఖర్చుతో కూడిన పాలీ హెర్బల్ విధానాలను అభివృద్ధి చేయడానికి సంస్థ కృషి చేస్తుంది. రూ.2.71 కోట్లకు పైగా వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించారు. ఆయుర్వేద సూత్రీకరణ, భద్రత , సమర్థత కోసం ప్రీ-క్లినికల్ అధ్యయనాలను నిర్వహించడానికి ఒక ఆధునిక యానిమల్ హౌస్, రోటరీ ఎవాపరేటర్, సాక్సెట్ ఎక్స్ట్రాక్ట్, ఆటోమేటిక్ హీమాలజీ అనలైజర్, బయోకెమిస్ట్రీ అనలైజర్, గడ్డకట్టే అనలైజర్, అనాల్జేషియోమీటర్, యువి-విఐఎస్ స్పెక్ట్రోఫోటోమీటర్, ప్రయోగశాల డీప్ ఫ్రీజర్, పెథ్రె మోమీటర్, ఫార్మకాలజీ ల్యాబ్. వంటి అధునాతన పరికరాలతో అత్యాధునిక 'ఫార్మకాలజీ అండ్ బయోకెమిస్ట్రీ లేబొరేటరీస్ ' జరిగింది. హై పెర్ఫార్మెన్స్ థిన్ లేయర్ క్రోమాటోగ్రఫీ (హెచ్ పీటీఎల్ సీ), హై పెర్ఫార్మెన్స్ లిక్విడ్ క్రోమాటోగ్రఫీ (హెచ్ పీఎల్ సీ), గ్యాస్ క్రోమాటోగ్రఫీ మాస్ స్పెక్ట్రోమెట్రీ (జీసీ-ఎంఎస్), ఎక్స్ రే డిఫ్రాక్టోమీటర్ (ఎక్స్ ఆర్ డీ) వంటి ఆధునిక పరికరాలు దీనిలో ఏర్పాటు అయ్యాయి. 3491.62 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.6.42 కోట్లకు పైగా వ్యయంతోనిర్మించిన నూతన ల్యాబ్ (జీ+2)లో ఆధునిక యంత్రాలు ఏర్పాటు అయ్యాయి.

రీజినల్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి (ఆర్ ఆర్ ఐహెచ్) కొత్త క్యాంపస్ నిర్మాణం 18,610 చదరపు అడుగుల విస్తీర్ణంలో . రూ.53.89 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టారు. 2026 నాటికి నిర్మాణం పూర్తవుతుంది. 50 పడకల ఐపీడీ యూనిట్, ఓపీడీ సేవలతో పాటు స్పెషాలిటీ క్లినిక్ లు ఉంటాయి. అత్యాధునిక పరికరాలతో కూడిన క్లినికల్ ల్యాబ్, ఎమర్జెన్సీ యూనిట్ తో పాటు మైనర్ ఆపరేషన్ థియేటర్ ను కూడా నిర్మిస్తారు. దేశంలోనే తొలి సారి నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఆయుష్ వెల్ నెస్ సెంటర్ లో ఆయుర్వేదం, యోగా, నేచురోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి విభా గాల్లో చికిత్స, ఓపీడీ సౌకర్యాలు ఉంటాయి. పంచకర్మ, నేచురోపతి, యునానీ, సిద్ధ చికిత్సలను ప్రజలకు ఈ కేంద్రం అందిస్తుంది. ఈ కేంద్రం లో మూలికా తోటలను కూడా అభివృద్ధి చేస్తారు.

15 నుంచి శ్రీవారి ఆలయంలో సుప్రభాతసేవ పున:ప్రారంభం

తిరుపతి, జనవరి 12:పవిత్రమైన ధనుర్మాసం రేపటితో ముగియనుండడంతో ఈనెల 15 నుంచి తిరుమల శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పున: ప్రారంభం కానుంది. గత ఏడాది డిసెంబర్ 17న తెల్లవారుజామున 12.34 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కావడంతో శ్రీవారి ఆలయంలో సుప్రభాతం స్థానంలో గోదా తిరుప్పావై పారాయణం కొనసాగింది.

జనవరి 14 వ తేది ధనుర్మాస ఘడియలు పూర్తికానుండడంతో 15 నుంచి యథాప్రకారం శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ నిర్వహిస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించవలసిందిగా టిటిడి ఒక ప్రకటనలో తెలిపింది. అదేవిధంగా ఈనెల 16న ఉదయం శ్రీవారి ఆలయంలో గోదా పరిణయోత్సవం, మధ్యాహ్నం పార్వేటమండపం వద్ద పార్వేట ఉత్సవం జరగనున్నాయి.

అంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ పదవికి కొమ్మినేని రాజీనామా

అమరావతి జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్‌గా కొనసాగుతున్న కొమ్మినేని శ్రీనివాసరావు తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. రాజీనామా పత్రాన్ని వైఎస్ జగన్ కు పంపినట్లు పేర్కొన్నారు. 2022 నవంబర్ 10న మీడియా అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కొమ్మినేని 13 నెలల పాటు పనిచేశారు. తనకు చైర్మన్‌గా అవకాశమిచ్చినందుకు వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంత జర్నలిస్టుల కోసం జర్నలిజం లో డిప్లమో కోర్సును నాగార్జున యూనివర్సిటీ సహకారంతో ప్రారంభించడం తనకు సంతృప్తినిచ్చిన విషయమని అన్నారు.

పేబ్యాక్ సొసైటీ- జంగం ఫ్యామిలీ నూతనసంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని రిషి గ్లోబల్ స్టడీ హాల్ నందు పే బ్యాక్ సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ రావు, సీహెచ్ కనకయ్య, జమ్మి జైపాల్, నాగులపాటి శంకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈఈ జంగం సంజీవంరావు, డా. వేము గంగరాజు, డి.ఈ చింతమాల నాగేశ్వరరావు, శాన్వి హాస్పిటల్ డా. శివకృష్ణ, దుర్గా విరంచి హాస్పిటల్ డా. కిరణ్ కుమార్ హాజరై "పే బ్యాక్ సొసైటీ-జంగం ఫ్యామిలీ" క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పే బ్యాక్ సొసైటీ-జంగం ఫ్యామిలీ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల విద్య కోసం మీరు చేస్తున్న కృషి అభినందనీయమని ముఖ్యంగా విద్యతోనే సామాజిక సమాజ అభివృద్ధి సాధ్యమని ఆదిశగానే జ్యోతిబాపూలే, డా.బి ఆర్ అంబేద్కర్ లు సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని, ఈ దేశాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అంటూ తద్వారా ఈ దేశ రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించారని అదే కోణంలో పేబ్యాక్ టూ సొసైటీ-జంగం ఫ్యామిలీ సభ్యులు కృషి చేయాలని అన్నారు.

కాన్పూర్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ర్యాలీతో 8వ సాయుధ దళాల వెటరన్స్ డే వేడుకలు

న్యూఢిల్లీ, జనవరి 13:జనవరి 14, 2024న కాన్పూర్‌లోని ఎయిర్ఫోర్స్ స్టేషన్‌లో మాజీ సైనికుల ర్యాలీతో రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ 8వ సాయుధ దళాల వెటరన్స్ డే దేశవ్యాప్త వేడుకలకు నాయకత్వం వహిస్తారు. వారి అత్యున్నత త్యాగం మరియు దేశానికి అంకితమైన సేవ కోసం ధైర్యవంతులకు నివాళులర్పించడానికి అతను వార్ మెమోరియల్ వద్ద పుష్పగుచ్ఛం ఉంచుతారు.

ఈ సంవత్సరం, మూడు సర్వీసులు దేశవ్యాప్తంగా శ్రీనగర్, పఠాన్‌కోట్, ఢిల్లీ, కాన్పూర్, అల్వార్, జోధ్‌పూర్, గౌహతి, ముంబై, సికింద్రాబాద్ మరియు కొచ్చిలో 10 ప్రదేశాలలో ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాయి. సికింద్రాబాద్‌లో జరిగే ఈ కార్యక్రమానికి రక్ష రాజ్య మంత్రి శ్రీ అజయ్ భట్ అధ్యక్షత వహిస్తారు.

న్యూ ఢిల్లీలో జరిగే ఈ కార్యక్రమం మానెక్షా సెంటర్‌లో జరుగుతుంది మరియు చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ మరియు చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ హాజరవుతారు.

రాహుల్‌ను ప్రధానిగా చూడటమే నాన్న ఆశయం.. అందుకోసం కృషి చేస్తా..

హైదరాబాద్, జనవరి 13: రాహుల్ ను ప్రధానిగా చూడటమే నాన్న ఆశయమని.. అందుకోసం కృషి చేస్తానని వై.ఎస్.షర్మిల అన్నారు. హైదరాబాద్‌లోని టీడీపీ అధినేత చంద్రబాబు ఇంటికి వైఎస్ షర్మిల వచ్చారు. తమ కుమారుడు రాజారెడ్డి వివాహానికి హాజరు కావాలని ఇవాళ ఉదయం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందించారు. చంద్రబాబుతో భేటీలో ఎలాంటి రాజకీయ అంశాలు చర్చకు రాలేదని స్పష్టం చేశారు. తన కొడుకు రాజారెడ్డి పెళ్లికి రావాలని ఆహ్వానించినట్టుగా వై.ఎస్. షర్మిల చెప్పారు. తనతో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డితో తనకు ఉన్న అనుబంధాన్ని చంద్రబాబు పంచుకున్నారని వై.ఎస్.షర్మిల చెప్పారు.

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చంద్రబాబు కుటుంబానికి కేక్ ను పంపినట్టుగా ఆమె చెప్పారు. లోకేష్ కూడా తనకు గిఫ్ట్ పంపిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. చంద్రబాబుకే కాదు, కవిత, హరీష్ రావు లాంటి వాళ్లకు కూడా తాను క్రిస్మస్ గిఫ్ట్ లు పంపిన విషయాన్ని షర్మిల ఈ సందర్భంగా వివరించారు. తన కొడుకు పెళ్లిని పురస్కరించుకొని అనేక మంది రాజకీయ పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నట్టుగా షర్మిల చెప్పారు. ఈ క్రమంలోనే చంద్రబాబును కూడా ఆహ్వానించామన్నారు. వైఎస్ఆర్ కూడా తన పిల్లల పెళ్లిళ్లకు చంద్రబాబును ఆహ్వానించారన్నారు. ఆ సమయంలో చంద్రబాబు కూడా వచ్చి తమను ఆశీర్వదించిన విషయాన్ని షర్మిల ప్రస్తావించారు.

రాజకీయం గురించి మాట్లాడుతూ.. నాకు ఏ పదవి ఇవ్వాలనేది కాంగ్రెస్ నాయకత్వం చూసుకుంటుందన్నారు.. రాహుల్ ప్రధాని కావాలని రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షించారని, దానిని సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.. రాజకీయాల్లోకి వచ్చిన ప్రారంభ రోజుల్లో వైఎస్ఆర్, తాను ఎలా ఉండేవాళ్లో చంద్రబాబు తనకు వివరించినట్టుగా షర్మిల చెప్పారు. రాజారెడ్డి పెళ్లికి వస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఏ పదవి ఇవ్వాలి, ఏ బాధ్యత ఇవ్వాలనే విషయమై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు.

చంద్రబాబును తాను కలవడం స్నేహపూర్వక వాతావరణంలో చూడాల్సిన అవసరం ఉందని షర్మిల చెప్పారు. రాజకీయాలు అనేది జీవితాలు కాదు, రాజకీయాలు అనేది తమ వృత్తి అని ఆమె తెలిపారు. రాజకీయాల్లో ఉన్నందున పరస్పరం విమర్శలు చేసుకొనే పరిస్థితులు అనివార్యంగా వస్తాయన్నారు. అలాంటి పరిస్థితులను దాటుకొనేందుకు పండుగలు, పెళ్లిళ్లకు ఆహ్వానించడం ద్వారా వ్యక్తిగతంగా సంబంధాలు మెరుగౌతాయన్నారు. ప్రతి విషయాన్ని రాజకీయాలతో ముడి పెట్టొద్దనిషర్మిల సూచించారు. చంద్రబాబుతో రాజకీయంగా ఎలాంటి లావాదేవీలు, ఉండవు, ఉండబోవు, ఉండకూడదని షర్మిల స్పష్టం చేశారు. పార్టీలు, నేతలు ఉన్నందున ప్రజల కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

రాజన్నపేట గ్రామంలో ప్రత్యేక శీతాకాల శిబిరం ప్రారంభం

హైదరాబాద్, జనవరి 13: విద్యార్థిస్థాయి నుండే శ్రమదా నం, సేవాభావం, అలవర్చుకోవాలనీ, భవిష్యత్తులో ఉద్యోగులుగా, ప్రజాప్రతి నిధులుగా ఉన్నప్పుడు నిజాయితీగా, నిస్వార్థంగా సేవలందిస్తారనీ జాతీయ సేవా పథకం వాలంటీర్లుగా విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని రాజన్నపేట గ్రామ సర్పంచ్ ముక్క శంకర్ గారన్నారు తేదీ 13-09-2024 రోజున రాజన్నపేట గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల యెల్లారెడ్డిపేటకు చెందిన జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రత్యేక శీతాకాల శిబిరం ఏర్పాటు చేశారు.

ఈసందర్భంగా రాజన్నపేట గ్రామ సర్పంచ్ ముక్క శంకర్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరం రాజన్నపేట గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని విద్యార్థులకు చిన్న వయసులోనే సామాజిక అంశాలను పరిశీలించడం, గ్రామాల పరిస్థితులను అధ్యయనం చేయడం తెలుస్తుందనీ అన్నారు. వాలంటీర్లకు ఇబ్బందులు లేకుండా చూస్తానన్నారు.

ఇంచార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ గారు మాట్లాడుతూ వారంరోజులు 19వరకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఈ శిక్షణ భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు.

జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారి వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ కళాశాల నుండి గతంలో ఎన్.ఎస్.ఎస్ ద్వారా ఎల్లారెడ్డిపేట మండలంలో అనేక గ్రామాల్లో సేవలందించామనీ ప్రస్తుతం రాజన్నపేటను ఎంచుకున్నామనీ విద్యార్థులు వాలంటీర్లుగా శిక్షణపొంది సమాజసేవకులుగా మారడం, ఉత్తమ పౌరులుగా రాణించడం , దేశాభివృద్ధిలో పాలుపంచుకోవడం లక్ష్యంగా జాతీయ సేవా పథకం పనిచేస్తుందనీ అన్నారు.

మొదటిరోజులో భాగంగా గ్రామంలో పోచమ్మ ఆలయంచుట్టు పరిశుభ్రం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్క శంకర్, ఇంచార్జి ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు, గ్రామ కార్యదర్శి రవి, లెక్చరర్ కొడిముంజ సాగర్, కారోబారి రామకృష్ణ, 50మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్పత్తికి కృషి చేయండి.. సింగరేణి సీఎండీ బలరాం

కరీంనగర్, జనవరి 13 సింగరేణి సంస్థ ఆర్జీ- 2 ఏరియా పరిధిలోని ఓసిపి- 3ని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం విస్తృతంగా పర్యటించారు. సీఎండీగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ఆర్జీ2 ఏరియాలో పర్యటించిన ఆయన ముందుగా సి హెచ్‌పిలో బొగ్గు రవాణాను క్షుణ్ణంగా పరిశీలించారు. బొగ్గు అవసరాల దృష్ట్యా వేగవంతంగా నాణ్యమైన బొగ్గును రవాణా చేయాలని సూచించారు. అనంతరం వారు ఓసిపి- 3 కృషి భవన్ వద్దకు వచ్చి నైట్ షిఫ్ట్ ఉద్యోగులతో మాట్లాడారు.

వారి నుండి మెరుగైన బొగ్గు ఉత్పత్తి కి సలహాలు, సూచనలు తీసుకున్నారు. సంస్థ స్థితి గతులను, లక్ష్యాలను వివరించి వాటిని చేరుకోవడానికి ఉద్యోగులు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం సీఎండీని అధికారులు, ఉద్యోగులు శాలువాతో సన్మానించారు.

అక్కడి నుండి వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి పని స్థలాలను పరిశీలించారు. అధికారులను నుండి బొగ్గు ఉత్పత్తి వివరాలను తెలుసుకొని క్వారీలోకి వెళ్లి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న యంత్రాలను, పని స్థలాలను పరిశీలించి, స్వయంగా శావల్ యంత్రంలోకి వెళ్లి ఆపరేటర్ డంపర్‌లో లోడ్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న ఆపరేటర్లతో మాట్లాడి వారిలో స్ఫూర్తిని నింపి, దిశానిర్దేశం చేశారు. ఓవర్ బర్డన్ తొలగించి తరలిస్తున్న డంప్ యార్డ్‌ను పరిశీలించి రక్షణతో కూడిన ఉత్పత్తి తీసే లా చూడాలని అధికారులకు సూచించారు. సీఎండీ వెంట ఏరియా జనరల్ మేనేజర్ ఎల్‌వి సూర్యనారాయణ, జీఎం రక్షణ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య, ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, ఏరియా ఇంజినీర్ నర్సింహారావ్, గని మేనేజర్ డి.రమేశ్, సర్వే అధికారి నర్సింగారావ్, ఆర్జీ- 1 సీనియర్ సెక్యూరిటి అధికారి వీరారెడ్డి, ఆర్జీ- 2 అఫిషియేటింగ్ సీనియర్ సెక్యూరిటి అధికారి వెంకటమోహన్, ఓసిపి3 కి సంబంధించిన ఇతర అధికారులున్నారు.

ఆర్థిక క్రమశిక్షణ లేని పార్టీ బీఆర్ఎస్.. మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్, జనవరి 13:గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వ్యవహరించిందని, గత ప్రభుత్వం విధానాల వల్ల ఆర్థికంగా రాష్ట్రం చితికి పోయిందని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విమర్శించారు. మండలంలోని కల్వచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయితీ భవనాన్ని, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు తెలంగాణ రాష్ట్రంను అప్పుల ఊబిలోకి దించారని, నూతనంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుతో పరిస్థితిని అంచనా వేస్తూ.. ఆర్థిక క్రమ శిక్షణతో ముందుకు సాగుతున్నామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను సబ్బండ వర్గాలను దృష్టిలో ఉంచుకొని రూపకల్పన చేసినవేనన్నారు. ఇందులో మహిళలకు పెద్ద పీట వేశామని, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అలాగే 5లక్షల నుండి పది లక్షలకు ఆరోగ్య శ్రీని పెంచామన్నారు. దశల వారీగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ఉచితంగా 200 యూనిట్‌ల విద్యుత్, నిరుపేదలకు సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. కల్వచర్ల నుండి లోంకకేసారం గ్రామం వరకు సిసి రోడ్డు వేసేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో తీసుకున్న అర్జీలను పరిశీలించి నిజమైన నిరుపేదలకు న్యాయం చేస్తామన్నారు.

ప్రభుత్వ ఫలాలను పొందేందుకు ఎవరికి పైసా లంచం ఇవ్వరాదని ప్రజలను కోరారు. ప్రజలకు మేలు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, మాది ముమ్మాటికీ ప్రజా ప్రభుత్వమేనన్నారు. విద్య, వైద్యం, ఇండ్లు తదితర హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించడం ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్.. షిండే శిబిరానికి మాజీ ఎంపీ..!

ముంబై, జనవరి 13: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన మాజీ ఎంపీ మిలింద్ దియోర కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పనున్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఆధ్వర్యంలోని శివసేన గూటికి చేరేందుకు మిలింద్ సిద్ధమయ్యారు.

మిలింద్ కాంగ్రెస్ కుటుంబానికి చెందిన వ్యక్తి. మిలింద్ సౌత్ ముంబై లోక్‌సభ టికెట్ ఆశిస్తున్నారు. కానీ మిత్రపక్షమైన శివసేన(యూబీటీ) ఆ టికెట్‌ను కాంగ్రెస్ పార్టీకి ఇచ్చేందుకు సుముఖంగా లేదు. సౌత్ ముంబై నుంచి అరవింద్ సావంత్(శివసేన యూబీటీ) లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ట్రేడ్ యూనియన్ లీడర్‌గా ఎదిగి రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ సావంత్.. సౌత్ ముంబై నుంచి రెండు సార్లు ఎంపీగా గెలిచారు. ఈ నేపథ్యంలో ఈ టికెట్‌ను కాంగ్రెస్ ఇవ్వడానికి శివసేన అంగీకరించడం లేదు. ఎంతో ప్రతిష్టాత్మకమైన సౌత్ ముంబై సీటును ఇతర పార్టీలకు కేటాయించేది లేదని అరవింద్ సావంత్ స్పష్టం చేశారు.

అయితే మిలింద్ దియోరా షిండే ఆధ్వర్యంలోని శివసేనలో చేరినప్పటికీ ఆయనకు టికెట్ ఇస్తారనే గ్యారెంటీ లేదు. సౌత్ ముంబై నుంచి బీజేపీ అభ్యర్థి పోటీలో దిగే అవకాశం ఉంది. అయితే మిలింద్‌కు రాజ్యసభ సీటును సీఎం షిండే ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మురళీ దియోరా కుమారుడే మిలింద్ దియోరా.

ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోడ్డున పడ్డ

పతంగులకు దారం ఆధారం.. పిల్లలకు తల్లిదండ్రులు ఆధారం : హరీశ్‌రావు

సిద్దిపేట, జనవరి 13: రాష్ట్ర ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటేనే పతంగులు ఎగురవేస్తారని, ఆ పతంగులకు దారం ఆధారమైతే, పిల్లలకు తల్లిదండ్రులు ఆధారం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు వద్ద కైట్ ఫెస్టివల్‌ను హరీశ్‌రావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేటలో మూడు రోజుల పాటు కన్నుల పండువగా పతంగుల పండగ జరుగుతుందన్నారు. మకర సంక్రాంతి అనేది శీతాకాలపు అధికారిక ముగింపు అని తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలను నిర్వహించుకోవాలని సూచించారు. ప్రశాంతమైన ఆకాశంలో ఎత్తుగా ఎగురుతున్న వివిధ రంగుల గాలిపటాలను చూస్తుంటే ఎంతో ముచ్చటగా ఉందన్నారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా తయారుచేసే బెల్లం, నువ్వుల గింజలతో లడ్డూలు తయారు చేయబడతాయి. ఈ లడ్డూలు తింటే శరీరంలో వేడి వస్తుందని నమ్ముతాం. కాబట్టి సంవత్సరంలో ఈ అత్యంత శీతల సమయానికి తగిన ఆహారం అని పేర్కొన్నారు. చివరికి ఈ ప్రత్యేక రోజున, ప్రజలు గాలిపటాలు ఎగురవేసే విధంగా వినోద కార్యక్రమాలలో నిమగ్నమై ఉంటారు. ఈ సంప్రదాయం చాలా పరిణామం చెంది ఇవాళ గాలిపటాలు ఎగరేసే టోర్నమెంట్ల దాకా వచ్చింది. యువత పతంగి పండుగలో ఉత్సాహంగా పాల్గొనాలి. యువత ప్రతి అంశంలో స్ఫూర్తిగా నిలవాలి అని హరీశ్‌రావు సూచించారు.

లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడి మరోసారి నోటీసులు

న్యూఢిల్లీ జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆ రాష్ట్ర సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నాలుగోసారి నోటీసులు జారీ చేసింది. జనవరి 18వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నది. జనవరి 3వ తేదీన విచారణకు రావాలని ఈడీ ఇచ్చిన నోటీసులను కేజ్రీ తిరస్కరించారు. ఆ నోటీసులు అక్రమంగా ఉన్నాయని, కేవలం తనను అరెస్టు చేసేందుకు నోటీసులు ఇచ్చినట్లు కేజ్రీ పేర్కొన్నారు. గతంలో నవంబర్ 2న, డిసెంబర్ 21వ తేదీన హాజరుకావాలని ఆదేశించారు. కానీ మూడుసార్లూ ఆయన ఈడీ నోటీసుల్ని పట్టించుకోలేదు. మద్యం విధానం కేసులో ఇప్పటికే సీబీఐ ఆయన్ను గత ఏడాది ఏప్రిల్‌లో విచారించింది. కానీ సీబీఐ మాత్రం ఆప్ నేతను నిందితుడిగా పేర్కొనలేదు. అయితే తొలిసారి ఈడీ నోటీసులు ఇచ్చిన తర్వాత.. కేజ్రీని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపించాయి. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, సత్యేంద్ర జైన్ అరెస్టు అయ్యారు.

ఫైనల్ స్టేజ్‌లో మేడిగడ్డ కాఫర్ డ్యామ్

హైదరాబాద్, జనవరి 13:మేడిగడ్డ బ్యారేజీ కుంగిన పియర్స్ స్థానంలో కొత్త పియర్స్ తోపాటుగా మూడు క్రెస్ట్ గేట్ల నిర్మాణంపై ప్రభుత్వందృష్టి సారించింది. కుంగిన 20,21,19 పియర్లను పూర్తిగా తొలగించి వాటిస్థానంలో నూతన పియర్లను నిర్మించేందుకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. అయితే.. కాఫర్ డ్యాం 400 చదరపు గజాల పొడుగు వెడల్పుతో కుంగిన పియర్లకు ముందు నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణం పూర్తి అయితే 5 పియర్ల దగ్గర నీటి నిలవరింపు జరుగుతోంది. అనంతరం కుంగిన పిల్లర్లతో పాటు మరో రెండు పిల్లర్ల దగ్గర భూసార పరీక్షలు నిర్వహించి నూతన నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు చెప్పారు.ప్రస్తుతం మేడిగడ్డ బ్యారేజీకి 85 పియర్లు, 84 గేట్లు ఉండగా ఇందులో ఇందులో 20వ పియర్ మీటర్లు 25 సెంటీమీటర్లు కుంగి పోగా 19,21 పియర్లు ఒకమీటరు కుంగి పోయింది. అయితే ఈ పియర్లతో పాటుగా మూడు క్రెస్టర్ గేట్లు మీటరు వరకు క్రమేణ కుంగినట్లు నీటి పారుదల శాఖ నిపుణులు అంచనావేయడంతో పియర్లతో పాటుగా క్రెస్ట్ గేట్లను కూడా పునర్ నిర్మించాలని ఈఎన్సీ మురళీధర్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే నివేదికలు సమర్పించారు.

రెండు పనులకు 600 కోట్ల అంచనా..

అయితే ఈ రెండు పనులకు సుమారు రూ. 500 నుంచి రూ. 600 కోట్ల వరకు అంచనావ్యయం కానున్నట్లు నీటి పారుదల అంచనావేసింది. ప్రస్తుతం కాఫర్ డ్యాం, పిల్లర్ల పునర్ నిర్మాణానికి అంగీకరించిన ఎల్ అండ్ టీ క్లస్టర్ గేట్ల పునర్ నిర్మాణం పై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాఫర్ డ్యామ్ పూర్తి అయిన అనంతరం ఇంజనీరింగ్ నిపుణులు కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ నిపుణులతో కలిసి భూసార పరీక్షలు, ఇంజనీరింగ్ వైఫల్యాలపైశాస్త్రీయ అధ్యయనం చేయనున్నారు. అయితే పనుల్లో వేగం పెంచితేనే వేసవిలోగా మేడిగడ్డ పునర్ నిర్మాణం జరిగి రాబోయో వర్షకాలంలో నీటి నిల్వచేసే అవకాశాలున్నాయని ఇంజనీరింగ్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

నెలాఖరు లోగా డైమండ్ కట్టింగ్

కుంగిన మేడిగడ్డ పియర్లను పునర్ నిర్మించని పక్షంలో ఏడవ బ్లాక్ లోని 10 పిల్లర్ల పై ప్రభావంపడే అవకాశాలున్నాయని ఇంజనీరింగ్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మొదట పియర్లను పూర్తి స్తాయిలో తెలగించి భూగర్భ పరిశోధనలు చేసిన అనంతరం పటిష్టమైన పునాదులపై తిరిగి పియర్లను, క్రెస్ట్ గేట్లను నిర్మించాల్సి ఉంది. పియర్ల నిర్మాణానికి సుమారు రూ. 600 కోట్లు అవసరం కాగా పిల్లర్లను డైమండ్ కట్టింగ్ ద్వారా కూల్చి వేసేందుకు మరో రూ. 50 కోట్ల కు పైగా ఖర్చు అయ్యే అవకాశాలున్నాయి. అయితే బ్లాస్టింగ్ ద్వారా కూల్చితే మిగతా పియర్లతో పాటుగా గేట్లకు ప్రమాదం ఏర్పడే అవకాశాలుండటంతో డైమండ్ కట్టింగ్ కు నిపుణులు అంగీకరించారు.

డైమండ్ కట్టింగ్ కు జర్మనీ, చైనా కంపెనీలు పోటీపడగా దేశంలోని హిల్తి ఇండియా ప్రైవేటు కంపనీ లిమిటెడ్ కంపెనీకి నీటిపారుదల శాఖ పనులు అప్పగించింది. 25 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ పియర్ల పై మొదటి భారీ యంత్రాలను ఏర్పాటుచేసి చక్రాకారంలోని డైమండ్ కట్టింగ్ బ్లేడ్ తో మీటర్లు వైశల్యాం తో ముక్కలు ముక్కలుగా కట్టింగ్ చేస్తారు. ఈ కట్టింగ్ కు సుమారు 50 మంది నిపుణులు, భారీ యంత్రాలు, సుమారు 15 రోజుల సమయం పట్టనున్నట్లు ఇంజనీరింగ్ నిపుణులు అంచనావేశారు. నిర్దిష్ట సమయంలో పనులు పూర్తి అయి నిర్మాణాలు జరిగితే ఫిబ్రవరి నాటికి మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ జరగనున్నట్లు నిపుణులు అంచనావేస్తున్నారు

'INS చీతా, గుల్దార్ మరియు కుంభీర్ 40 సంవత్సరాల అద్భుతమైన సేవ తర్వాత తొలగించబడ్డాయి

న్యూఢిల్లీ, జనవరి 13:నాలుగు దశాబ్దాల పాటు దేశానికి అద్భుతమైన సేవలందించిన తర్వాత భారత నౌకాదళ నౌకలు చిరుత, గుల్దార్ మరియు కుంభీర్ 12 జనవరి 2024న ఉపసంహరించబడ్డాయి. పోర్ట్ బ్లెయిర్‌లో డికమిషన్ కార్యక్రమం సంప్రదాయ వేడుకగా నిర్వహించబడింది, ఇందులో జాతీయ పతాకం, మూడు నౌకలకు చెందిన నావల్ ఎన్‌సైన్ మరియు డీకమిషనింగ్ పెన్నెంట్‌లను చివరిసారిగా సూర్యాస్తమయం సమయంలో కిందకు దించారు.

చిరుత, గుల్దార్ మరియు కుంభీర్‌లను పోలాండ్‌లోని గ్డినియా షిప్‌యార్డ్‌లో పోల్నోక్నీ క్లాస్ ల్యాండింగ్ షిప్‌లుగా నిర్మించారు మరియు శ్రీ ఎస్.కె. అరోరా (చిరుత మరియు గుల్దార్) మరియు శ్రీ ఏకె దాస్ (కుంభీర్) సమక్షంలో వరుసగా 1984, 1985 మరియు 1986లో భారత నౌకాదళంలోకి ప్రవేశించారు. ఆ తర్వాత పోలాండ్‌లో భారత రాయబారులు. మూడు నౌకలకు కమాండింగ్ ఆఫీసర్లుగా వరుసగా సీడీఆర్ వీబీ మిశ్రా, లెఫ్టినెంట్ సీడీఆర్ ఎస్కే సింగ్, లెఫ్టినెంట్ సీడీఆర్ జే బెనర్జీ ఉన్నారు. ఆమె ప్రారంభ సంవత్సరాల్లో, చిరుత కొద్దికాలం పాటు కొచ్చి మరియు చెన్నైలో ఉంది మరియు కుంభీర్ మరియు గుల్దార్ విశాఖపట్నంలో ఉన్నాయి. ఆ తర్వాత నౌకలు తిరిగి అండమాన్ మరియు నికోబార్ కమాండ్‌లో ఉన్నాయి, అక్కడ అవి డికమిషన్ అయ్యే వరకు సేవలు అందించాయి. ఈ నౌకలు దాదాపు 40 సంవత్సరాల పాటు చురుకైన నావికాదళ సేవలో ఉన్నాయి మరియు 12,300 రోజులకు పైగా సముద్రంలో ఉండగా సమిష్టిగా దాదాపు 17 లక్షల నాటికల్ మైళ్లు ప్రయాణించాయి. అండమాన్ మరియు నికోబార్ కమాండ్ యొక్క ఉభయచర ప్లాట్‌ఫారమ్‌లుగా, ఈ నౌకలు ఆర్మీ దళాలను ఒడ్డుకు దింపడానికి 1300 బీచింగ్ కార్యకలాపాలను నిర్వహించాయి.

వారి అద్భుతమైన ప్రయాణాలలో, ఈ నౌకలు అనేక సముద్ర భద్రతా మిషన్లు మరియు మానవతా సహాయం మరియు విపత్తు సహాయ కార్యకలాపాలలో పాల్గొన్నాయి. IPKF ఈ కార్యకలాపాలలో భాగంగా ఆపరేషన్ అమన్ మరియు భారత మరియు శ్రీలంక సరిహద్దుల గుండా ఆయుధాలు మరియు మందుగుండు సామాగ్రి మరియు అక్రమ వలసలను నియంత్రించడానికి మే 1990లో ఇండియన్ నేవీ మరియు ఇండియన్ కోస్ట్ గార్డ్‌ల మధ్య జరిగిన ఒక సంయుక్త ఆపరేషన్ ఆపరేషన్ అమన్‌లో వారి పాత్ర ముఖ్యమైనది. 1997 తుఫాను శ్రీలంక మరియు 2004 హిందూ మహాసముద్ర సునామీ తర్వాత సహాయక చర్యల్లో సహకారం. భారతీయ నౌకాదళ నౌకలు చిరుత, గుల్దార్ మరియు కుంభీర్ సముద్రతీరంలో చెరగని ముద్ర వేసాయి మరియు వాటి ఉపసంహరణతో భారత నౌకాదళ చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయం ముగిసింది.

ఎయిర్ మార్షల్ సాజు బాలకృష్ణన్, AVSM, VSM, కమాండర్-ఇన్-చీఫ్ అండమాన్ మరియు నికోబార్ కమాండ్ , వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి, AVSM, VSM, డిప్యూటీ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్, ఫ్లాగ్ ఆఫీసర్లు, మాజీ కమాండింగ్ ఆఫీసర్లు మరియు మూడు నౌకల కమీషనింగ్ సిబ్బంది పోర్ట్ బ్లెయిర్‌లో జరిగిన వేడుకలకు హాజరయ్యారు. ఒకే రోజులో ఒకే తరగతికి చెందిన మూడు యుద్ధనౌకలు ఏకకాలంలో తొలగించబడినందున ఈ ఈవెంట్ కూడా ప్రత్యేకమైనది.

సోనాల్ మాత నుండి రామాయణ కథను విన్న వారు ఎప్పటికీ మరచిపోలేరు-ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 13:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు వీడియో సందేశం ద్వారా సోనాల్ మాత జన్మ శతాబ్ది కార్యక్రమంలో ప్రసంగించారు.

సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఆయ్ శ్రీ సోనాల్ మా జన్మది శతాబ్ది ఉత్సవాలు పవిత్ర పౌష్‌లో జరుగుతున్నాయని, సోనాల్ మాత ఆశీస్సులకు కృతజ్ఞతలు తెలియజేసుకుని ఈ పవిత్ర కార్యక్రమంలో పాలుపంచుకోవడం విశేషం. ఈ సందర్భంగా చరణ్ సమాజ్ మొత్తం మరియు నిర్వాహకులందరినీ ప్రధాని మోదీ అభినందించారు, "మద్దా ధాం చరణ్ సమాజానికి గౌరవం, శక్తి, ఆచారాలు మరియు సంప్రదాయాలకు కేంద్రంగా ఉంది. నేను శ్రీ ఆయి పాదములకు నమస్కరించి నమస్కరిస్తున్నాను.

సోనాల్ మాత యొక్క మూడు రోజుల జన్మ శతాబ్ది ఉత్సవాల జ్ఞాపకాలు ఇప్పటికీ తాజాగా ఉన్నాయని నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి, భారతదేశం ఏ యుగంలోనూ కార్పెట్ ఆత్మలలో లేకుండా పోయిందనడానికి భగవతి స్వరూప సోనాల్ మా సజీవ ఉదాహరణ అని అన్నారు. గుజరాత్ మరియు సౌరాష్ట్రలు ముఖ్యంగా గొప్ప సాధువులు మరియు వ్యక్తులకు భూమి అని పేర్కొన్న ప్రధాని మోదీ, ఈ ప్రాంతంలోని మొత్తం మానవాళికి అనేక మంది సాధువులు మరియు గొప్ప ఆత్మలు తమ వెలుగును పంచారని అన్నారు.

పవిత్ర గిర్నార్ దత్తాత్రేయ భగవానుడు మరియు అసంఖ్యాక సాధువుల స్థానమని ఆయన పేర్కొన్నారు. సౌరాష్ట్ర యొక్క ఈ శాశ్వతమైన సాధువు సంప్రదాయంలో, ప్రధాన మంత్రి ఇలా అన్నారు, "శ్రీ సోనాల్ మాత ఆధునిక యుగానికి ఒక వెలుగులాంటిది. ఆమె ఆధ్యాత్మిక శక్తి, మానవతా బోధలు మరియు తపస్సు ఆమె వ్యక్తిత్వంలో అద్భుతమైన దివ్య మనోజ్ఞతను సృష్టించాయి, అది జునాగఢ్ మరియు మద్దాలోని సోనాల్ ధామ్‌లో ఇప్పటికీ అనుభూతి చెందుతుంది.

సోనాల్ మా జీవితమంతా ప్రజా సంక్షేమం కోసం అంకితం చేయబడింది, ఆమె భగత్ బాపు, వినోబా భావే, రవిశంకర్ మహారాజ్, కాన్భాయ్ లహేరి, కళ్యాణ్ షేఠ్ వంటి గొప్ప వ్యక్తులతో కలిసి పనిచేసిన దేశం మరియు మతం కోసం సేవ చేసారు. చరణ్ కమ్యూనిటీకి చెందిన పండితులలో ఆమెకు ప్రత్యేక స్థానం ఉందని, వారికి దిశానిర్దేశం చేయడం ద్వారా చాలా మంది యువకుల జీవితాలను కూడా మార్చారని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. సమాజానికి ఆమె చేసిన సేవలను హైలైట్ చేస్తూ, విద్య మరియు సమాజంలో వ్యసనాన్ని తగ్గించడంలో ఆమె చేసిన అద్భుతమైన కృషిని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. సమాజాన్ని దురాచారాల నుండి రక్షించడానికి సోనాల్ మాత కృషి చేసిందని, కచ్‌లోని వోవర్ గ్రామం నుండి భారీ ప్రతిజ్ఞ ప్రచారాన్ని ప్రారంభించిందని, ఇది కష్టపడి పని చేయడం మరియు పశువులను రక్షించడం ద్వారా స్వయం సమృద్ధిగా ఉండాలని ఉద్ఘాటించారు.

ఆధ్యాత్మిక మరియు సామాజిక కార్యక్రమాలతో పాటు, సోనాల్ మా దేశ ఐక్యత మరియు సమగ్రతకు బలమైన సంరక్షకురాలిగా ఉన్నారని మరియు జునాగఢ్‌ను విచ్ఛిన్నం చేయడానికి జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా మా చాంది వలె ఆమె నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. విభజన సమయం.

"శ్రీ సోనాల్ మా దేశం కోసం చరణ్ కమ్యూనిటీ చేసిన సేవలకు గొప్ప చిహ్నం", భారతదేశం యొక్క గ్రంథాలలో కూడా ఈ సమాజానికి ప్రత్యేక స్థానం మరియు గౌరవం ఇవ్వబడిందని ప్రధాని పేర్కొన్నారు. భగవత్ పురాణం వంటి పవిత్ర గ్రంథాలు చరణ్ కమ్యూనిటీని శ్రీ హరి యొక్క ప్రత్యక్ష వారసులుగా నూచిన్తున్నాయని ఆయన తెలియజేశారు. మ సరస్వతి కూడా ఈ సంఘానికి విశేష ఆశీస్సులు అందించారు. అందుకే, ఈ సమాజంలో ఎందరో పండితులు పుట్టారని, పూజ్య తరణ్ బాపు, పూజ్య ఇసార్ దాస్ జీ, పింగళ్ని బాపు, పూజ్య కాగ్ బాపు, మేరుభా బాపు, శంకర్జన్ బాపు, శంభదన్ జీ, భజనిక్ నారణ్‌స్వామి, హేముభాయ్ గధ్వి, పద్మశ్రీ లకు ఉదాహరణలు ఇచ్చారని ప్రధాన మంత్రి అన్నారు. కవి నాన్న మరియు పద్మశ్రీ భిఖుదన్ గాధ్వి మరియు చరణ్ సమాజాన్ని సుసంపన్నం చేసిన అనేక మంది వ్యక్తులు. ''విశాలమైన చరణ్ సాహిత్యం ఇప్పటికీ ఈ గొప్ప సంప్రదాయానికి నిదర్శనం. అది దేశభక్తి గీతాలు లేదా ఆధ్యాత్మిక ప్రసంగాలు కావచ్చు, శతాబ్దాలుగా చరణ్ సాహిత్యం ఒక ముఖ్యమైన పాత్రను పోషించింది'' అని శ్రీ సోనాల్ మా యొక్క శక్తివంతమైన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు, ఇది దీనికి గొప్ప ఉదాహరణ. ఆమె ఎప్పుడూ సాంప్రదాయ పద్ధతుల ద్వారా విద్యను పొందనప్పటికీ, ఆమెకు సంస్కృతం వంటి భాషలపై బలమైన పట్టు ఉందని మరియు గ్రంథాలపై లోతైన జ్ఞానం ఉందని ఆయన తెలియజేశారు. ఆమె నుండి రామాయణ కథను విన్నవారు దానిని ఎప్పటికీ మరచిపోలేరు" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. జనవరి 22వ తేదీన అయోధ్యలోని శ్రీ రామ మందిరంలో జరిగే ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమం గురించి తెలుసుకుంటే సోనాల్ మాత ఆనందానికి అవధులు ఉండవని పేర్కొన్న ప్రధాని, జనవరి 22వ తేదీ శుభ సందర్భంగా ప్రతి ఒక్కరూ శ్రీరామ జ్యోతిని వెలిగించాలని కోరారు. నిన్న ప్రారంభమైన దేశంలోని దేవాలయాల పరిశుభ్రత ప్రచారాన్ని కూడా ప్రధాన మంత్రి స్పృశిస్తూ, "మనం ఈ దిశలో కూడా కలిసి పని చేయాలి. అలాంటి ప్రయత్నాలతో శ్రీ సోనాల్ మా ఆనందం రెట్టింపు అవుతుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను.

ప్రసంగాన్ని ముగించిన ప్రధాన మంత్రి, భారతదేశం అభివృద్ధి చెందిన మరియు స్వావలంబన కలిగిన దేశంగా పని చేసేందుకు శ్రీ సోనాల్ మా స్ఫూర్తి మనకు కొత్త శక్తిని ఇస్తుంది అని అన్నారు. ఈ లక్ష్యాలను సాధించడంలో చరణ్ సొసైటీ పాత్రను కూడా ఆయన గుర్తించారు. "సోనాల్ మా ఇచ్చిన 51 ఆజ్ఞలు చరణ్ సమాజానికి దిశానిర్దేశం చేస్తాయి", సమాజంలో అవగాహన కల్పించేందుకు చరణ్ కమ్యూనిటీ నిరంతరం కృషి చేయాలని ప్రధాని కోరారు. సామాజిక సామరస్యాన్ని పటిష్టం చేసేందుకు మద్దా ధామంలో నిరంతరంగా జరుగుతున్న సదావ్రత యాగం అభినందనీయమని, భవిష్యత్తులోనూ ఇలాంటి లెక్కలేనన్ని దేశ నిర్మాణ కర్మలకు మద్దె ధామం ఊపునిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

దయ్యూలో జరిగిన మొట్టమొదటి బీచ్ గేమ్స్‌లో మధ్యప్రదేశ్ ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది

న్యూఢిల్లీ, జనవరి 13:బీచ్ గేమ్స్ 2024, భారతదేశంలోని మొట్టమొదటి మల్టీ-స్పోర్ట్స్ బీచ్ గేమ్‌లు, దయ్యూలోని సహజమైన బ్లూ ఫ్లాగ్ సర్టిఫైడ్ ఘోఘ్లా బీచ్‌లో నిర్వహించబడ్డాయి, ఇది ల్యాండ్‌లాక్డ్ మధ్యప్రదేశ్ ఎమర్జింగ్ ఓవరాల్ ఛాంపియన్‌తో ముగిసింది, మొత్తం 18 పతకాలతో పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. 7 స్వర్ణాలు. ఈ విశేషమైన ఫీట్ మధ్యప్రదేశ్ యొక్క దళం యొక్క క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా రాష్ట్రంలో పెంపొందించిన ప్రతిభను కూడా హైలైట్ చేసింది.

మహారాష్ట్ర 3 స్వర్ణాలతో సహా 14 పతకాలను గెలుచుకోగా, తమిళనాడు, ఉత్తరాఖండ్ మరియు ఆతిథ్య దాద్రా, నగర్ హవేలీ, డయ్యూ డామన్ 12 పతకాలు సాధించాయి. అస్సాం 8 పతకాలు గెలుచుకుంది, వాటిలో 5 స్వర్ణాలు ఉన్నాయి.

ఉత్కంఠభరితమైన సంఘటనలలో, లక్షద్వీప్ బీచ్ సాకర్‌లో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది, ఇది ప్రాచీన ద్వీప భూభాగానికి చారిత్రాత్మక విజయాన్ని సూచిస్తుంది. హోరాహోరీగా సాగిన ఫైనల్లో 5-4తో మహారాష్ట్రపై విజయం సాధించింది. లక్షద్వీప్ విజయం పతక విజేతల వైవిధ్యాన్ని జోడించడమే కాకుండా దయ్యూ బీచ్ గేమ్స్ 2024 యొక్క సమగ్ర మరియు దేశవ్యాప్త ప్రభావాన్ని కూడా నొక్కి చెప్పింది.

205 మంది మ్యాచ్ అధికారుల మద్దతుతో 28 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుండి 21 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 1404 మంది అథ్లెట్లు విభిన్న శ్రేణి విభాగాల్లో పాల్గొనడంతో జనవరి 4-11 వరకు క్రీడా నైపుణ్యం ప్రధాన దశకు చేరుకుంది.

ఆటలు ప్రతి రోజు 2 సెషన్‌లుగా రూపొందించబడ్డాయి. ఉదయం సెషన్ ఉదయం 8 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నానికి ముగుస్తుంది, తర్వాత మధ్యాహ్నం సెషన్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ షెడ్యూలింగ్ అనుకూలమైన వాతావరణ పరిస్థితుల్లో అథ్లెట్ల ప్రదర్శనలను ఆప్టిమైజ్ చేయడమే కాకుండా ఉత్సాహభరితమైన ప్రేక్షకులకు డైనమిక్ మరియు ఆకర్షణీయమైన వీక్షణ అనుభవాన్ని అందించింది.

టగ్ ఆఫ్ వార్‌లోని వ్యూహాత్మక షోడౌన్‌ల నుండి సముద్ర ఈత ఊపిరి పీల్చుకునే విన్యాసాలు, పెన్‌కాక్ సిలాట్ యొక్క యుద్ధ కళాత్మకత, మల్లాఖంబ్ యొక్క విన్యాసాలు, బీచ్ వాలీబాల్ యొక్క వేగవంతమైన యాక్షన్, బీచ్ కబడ్డీ యొక్క వ్యూహాత్మక యుద్ధాలు మరియు విద్యుద్దీకరణ వరకు. బీచ్ సాకర్ యొక్క కిక్స్ మరియు గోల్స్, ప్రతి క్రీడ దాని ప్రత్యేక శక్తిని ఈవెంట్‌కు తీసుకువచ్చింది. బీచ్ బాక్సింగ్ యొక్క అరంగేట్రం ఉత్సాహం యొక్క అదనపు పొరను జోడించింది, ఇది పాల్గొనేవారిని మరియు ప్రేక్షకులను ఆకర్షించింది మరియు దేశం యొక్క అథ్లెటిక్ ప్రయాణంలో ఒక చారిత్రాత్మక క్షణాన్ని సూచిస్తుంది.

కేంద్ర యువజన వ్యవహారాలు డ క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ ఈవెంట్‌కు తన మద్దతు మరియు ఉత్సాహాన్ని తెలియజేయడానికి చీ (గతంలో ట్విట్టర్)కి వెళ్లారు. "అథ్లెట్ల శక్తి మరియు దయ్యూ అందం మనుపెన్నడూ లేని విధంగా మంత్రముగ్ధులను చేసే ఉల్లాసాన్ని కలిగించే ప్రకంపనలను అల్లింది" అని అతను పోస్ట్‌కు క్యాప్షన్ ఇచ్చాడు. ఆయన ఇంకా మాట్లాడుతూ, గుజరాత్ తీరంలోని దయ్యూలో మొట్టమొదటిసారిగా బీచ్ గేమ్స్ నిర్వహించడం ద్వారా భారత్ బీచ్‌లకు కొత్త జీవితాన్ని తీసుకురావాలనే ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి క్రీడా మలుపు తీసుకుంది.

భారతదేశం భౌగోళికంగా ప్రపంచంలోని కొన్ని అందమైన బీచ్‌లతో బహుమతిగా ఉంది. భారతదేశంలోని 12 బీచ్‌లు స్థిరమైన పర్యాటకాన్ని ప్రోత్సహించే పరిశుభ్రమైన బీచ్‌లకు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను కలిగి ఉన్నాయి. అయినప్పటికీ, దేశంలోని అనేక బీచ్‌లు అన్వేషించబడవు. అందువల్ల దయ్యూ బీచ్ గేమ్‌లను విజయవంతంగా నిర్వహించడం సంతోషకరమైన వార్తగా వస్తుంది.

గొల్ల కురుమల హక్కుల కొరకు ఐక్యంగా ఉద్యమించండి

-జిఎంపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్.

మహబూబాబాద్.. జనవరి 13గొల్ల కురుమల హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో సంఘం జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ను సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లయ్య అశోక్ లు మాట్లాడుతూ, గొల్ల కురుమల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడే సంఘం జిఎంపిఎస్ అని, జిఎంపిఎస్ పోరాటాల ఫలితంగా జిల్లాలో అనేక సమస్యలు పరిష్కరించామని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో కూడా గొల్ల కురుమల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇంకా గ్రామాల్లో విద్య,ఆర్థిక, రాజకీయ రంగాల్లో గొల్ల కురుమలు వెనుకబడి ఉన్నారని , ఇంకా చైతన్యం కావాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో డీడీలు కట్టిన గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ చేయకుండా మొండి చేయి చూపారని, డిడీలు కట్టి అనేకమంది గొల్ల కురుమలు గొర్రెల పంపిణీ కోసం కొన్ని నెలలుగా ఎదురుచూస్తున్నారని వారు అన్నారు. ఈ ప్రభుత్వం గొర్రెలు పంపిణీ చేస్తుందో లేదో ఒక స్పష్టత ప్రభుత్వం ఇవ్వకపోవడంతో గొల్ల కురుమలు ఆందోళన చెందుతున్నారని వారు గుర్తుకు చేశారు. ప్రభుత్వం గొల్ల కురుమల సమస్యల పైన చొరవ తీసుకొని రెండో విడత గొర్రెల పంపిణీ పూర్తి అయ్యేలా స్పష్టమైన హామీ ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు నెల రోజులు పూర్తి అయిన కూడా పశు సంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించకపోవడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. నూతన సంవత్సర క్యాలెండర్ గొల్ల కురుమల ఐక్యతకు వారి చైతన్యాన్ని పెంపొందించే విధంగా ఉండాలని అలా అందరూ దాన్ని ఉపయోగించుకోవాలని వారు ఈ సందర్భంగా అన్నారు. రానున్న రోజుల్లో గొల్ల కురుమల హక్కులకై జరిగే ప్రతి కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ కౌన్సిలర్ గోగుల అనురాధ రాజుయాదవ్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్ యాదవ్ , సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లయ్య, జిల్లా నాయకులు గండ్రకోటి కుమార్, పరిసబోయిన మహేష్, ఎడ్ల శ్రీనివాస్ ఆమదగాని రఘు, తదితరులు పాల్గొన్నారు

తెలుగు ప్రజలకు జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు

అమరావతి, జనవరి 13:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

బడి చుట్టూ మాదక బూచాళ్ళు

-మహానగరాలకే పరిమితమైన మత్తు.. చిన్న చిన్న పట్టణాలకు విస్తరణ

-డ్రగ్స్... దుష్టులతో అప్రమత్తంగా ఉండాలి...

- సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి

హైదరాబాదు జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: డ్రగ్స్... మత్తులో ముంచెత్తుతాయి, భ్రాంతిని కలిగిస్తాయి. ఒకసారి వీటి వలలో చిక్కుకుంటే అంతే సంగతులు. ఎక్కువగా టీనేజీలో అడుగుపెట్టే కుర్ర కారు వీటికి ఉచ్చులో చిక్కుకుంటున్నారు. ఇందులోంచి బయటకు రాలేని వారు అకాల మరణాలకు బలైపోతున్నారు. ఒకప్పుడు మహానగరాలకే పరిమితమైన మత్తు ఇప్పుడు చిన్న చిన్న పట్టణాలకు విస్తరిస్తున్నాయి. డ్రగ్స్ కు అలవాటు పడినవారు స్థిమితంగా ఉండలేరు. ఉరకే ఉద్రేక పడిపోతుంటారు. దేనిపైనా దృష్టి నిలపలేరు. వ్యక్తిగత శుభ్రతను పట్టించుకోరు. ముద్దముద్దగా మాట్లాడుతారు. వారి వద్ద చిత్రమైన వాసన రావచ్చు. ఇలాంటి లక్షణాలున్న పిల్లలు మీ పరిసరాలలో తారసపడితే వెంటనే వారి తల్లిదండ్రులను అప్రమత్తం చేయండి. డ్రగ్స్ రవాణా మనిషి నుంచి మనిషికి రవాణా అవడాన్ని కూడా డ్రగ్స్ చట్టంలో ట్రాఫిక్ కింగ్ అనే అంటారు. డ్రగ్స్ వాడిన వారి మీద కఠిన చర్యలు ఉండొచ్చు లేదా క్షమించి కొత్త జీవితానికి అవకాశం ఇవ్వవచ్చు. కానీ సరఫరా చేసే వారి మీద మాత్రం కఠిన చర్యలు తప్పవు. ఒక మనిషి నుంచి ఇంకో మనిషికి అంటుకునే వ్యాధి ఈ ట్రాఫికింగ్. ఇటువంటి దుష్టులతో అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

ఎప్పుడు సందేహించాలి

చదువుపై గతంలో చూపిన శ్రద్ధ ఇప్పుడు చూపనప్పుడు, విడిగా, ఒంటరిగా ఉండటానికి ఇష్టపడుతుంటే, ఇంటికి ఆలస్యంగా రావడం ,చెప్పే కారణాలు నమ్మశక్యంగా లేకపోవడం, అంతకు ముందు మాదిరిగా నలుగురిలో కలవడానికి ఇష్టపడనప్పుడు, ఒక్కోసారి ఏదో వాసన లాగా వస్తుందనిపించడం, స్నేహితులను ఇంటికి తీసుకొచ్చి గదిలో ఎక్కువసేపు ఉండడం, రాత్రిళ్ళు తలుపులు వేసుకొని ఒంటరిగా గంటలు తరబడి ఉండడం, చక్కని ఆహార్యముతో ఉండాలని ధ్యాస తగ్గిపోవడం, ఏది పట్టింపు లేనట్లుగా వ్యవహరించడం, ఎక్కువగా అబద్ధాలు ఆడడం, ఏదో కారణం చెప్పి తరచూ డబ్బులు అడగడం, కళ్ళు తరచూ ఎర్రబడిపోవడం, ఎరుపుదనం కనిపించకుండా చుక్కల మందు వాడడం, బయటకు వెళ్ల లేకపోతే అసహనముగా ఉండడం, అకారణ కోపం, అది తీవ్రస్థాయిలో ఉండటం, అదే బయటకు వెళ్లొచ్చాక నెమ్మదించడం, ఎప్పుడూ ఫోను, కంప్యూటర్లో నిమగ్నం అవ్వడం, పాఠశాలకు, కళాశాలకు డుమ్మా కొట్టడం, ఇంట్లో ఖరీదైన వస్తువులు మాయమవుతూ ఉండడం, ఇలాంటి లక్షణాలు కనిపిస్తే పిల్లల విషయంలో లోతుగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉంటుందని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

ఎక్కడ స్వీకరిస్తారు

సాధారణంగా ఒంటరి తల్లి/ తండ్రి ఉన్న ఇళ్లలో ఎక్కువగా జరుగుతుంటాయి. తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగస్తులైన ఇళ్లల్లో, తమకు కేటాయించిన గదుల్లోనే, అపార్ట్మెంట్ పై భాగములో కూర్చుని, ప్రజా ఉద్యానవనాలలో చీకటిగా ఉండే ప్రదేశాలను ఎంచుకుని, నిర్మానుష్య ప్రాంతాలలో, ఇవేవీ కుదరనప్పుడు అంతర్గత గల్లీ రోడ్లపై వాహనాల ను నిలుపుకొని మాదకద్రవ్యాలు తీసుకుంటారని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

విద్యా సంస్థలు దృష్టి పెట్టాలి

గతంలో కంటే చదువులో వెనకబడడం, తరచూ తరగతులు డుమ్మా కొట్టడం, తరచూ గైర్హాజరవుతున్న విద్యార్థులు, విద్యాసంస్థల్లో ఉన్న సమయంలో భోజన, ఇతర విరామ సమయాలలో కొందరి విద్యార్థులు ఒక బృందంగా కలుసుకొని మాట్లాడుకోవడం, కొందరి విద్యార్థులు విద్యాసంస్థల నుంచి వచ్చే సంక్షిప్త సందేశాలు వీరే మొబైల్ కి వచ్చేలా మొబైల్ నెంబర్ మారుస్తారు. అలాంటి వారిపై విద్యాసంస్థలు దృష్టి పెట్టాలని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

ఎందుకీ ఆకర్షణ

నీ మీదే ఆశలు పెట్టుకున్నాం.. బాగా చదవాలి అని తల్లిదండ్రులు విపరీతమైన ఒత్తిడికి గురి చేయడం. ఇంట్లో అమ్మానాన్నలు తరచూ గొడవ పడటం... దీంతో ఒత్తిడితో ఆ వాతావరణం నుంచి తప్పించుకోవాలనుకోవడం, సినిమా హీరో, హీరోయిన్లు చూసి అనుకరించడం, స్నేహితుల ప్రేరణ ఎక్కువగా ఉంటుంది అని లిల్లీ మేరి అన్నారు.

సాధారణంగా వినియోగించే 'మత్తు'

స్థాయిని బట్టి, అవకాశం, అందుబాటును బట్టి మత్తు పదార్థాలను వినియోగిస్తుంటారని లిల్లీ మేరి అన్నారు ఇందులో అతి సాధారణంగా వినియోగించే వాటి నుంచి మొదలుకొని అతి ఖరీదైన మత్తుపదార్థాలు ఉన్నాయి. వాటిలో గోళ్ళ రంగును శుభ్రం చేసే రసాయనం, సిరా రాతను తొలగించే పదార్థం, వడ్రంగి పనుల్లో అతికించడానికి ఉపయోగించే జిగురు పదార్థం, పెట్రోలు, దగ్గు మందు, నిద్ర మాత్రలు, మార్ఫిన్, గంజాయి, ఎల్ ఎస్ డీ, కొకైన్, హెరాయిన్, బ్రౌన్ షుగర్ లాంటివి సాధారణంగా వినియోగించే మత్తు పదార్థాలు అని డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు .

తీవ్రంగా ప్రతి చర్యలు ఉండవద్దు

పిల్లలు మాదగ ద్రవ్యాలు వాడుతున్నారని గుర్తించగానే తీవ్రంగా విరుచుకు పడకూడదు ఇంట్లోంచి బయటకు వెళ్లకుండా కట్టడి చేయడం, కొట్టడం, తిట్టడం. ఇలా తీవ్రస్థాయిలో మందలించకూడదు. దీనివల్ల మంచి కంటే చెడే ఎక్కువ. తల్లిదండ్రులు ఓపికగా పిల్లలకు సావధానముగా విడమర్చి చెప్పాలి. దీనివల్ల కలిగే నష్టాలు ఏమిటో వివరించాలి. 'జరిగిందేదో జరిగిపోయింది. నీ వెనక మేమున్నాము. నీకు ఎలాంటి కష్టము. ఇబ్బంది కలగకుండా మేము అండగా ఉంటాము' అన్న భరోసా కల్పించాలి. పిల్లలు, తల్లిదండ్రులకు మధ్య పరస్పర నమ్మకం ప్రధానం. ఏదైనా తప్పు చేసినా తల్లిదండ్రులకు చెప్పుకోగలిగేంత నమ్మకము ఉండాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

పిల్లలకు స్వేచ్ఛనివ్వడం కొంతవరకు సరైన ధోరనే. అప్పుడే పిల్లలలో మానసిక వికాసం పెరుగుతుంది. సమాజం అంటే, వ్యక్తులు అంటే తెలుస్తుంది. అయితే స్వేచ్ఛకు పరిమితులు ఉండాలి. ఆ స్వేచ్ఛను ఏ విధంగా ఉపయోగిస్తున్నారు అన్నదే ముఖ్యం. పిల్లలు మాదగ ద్రవ్యాలకు అలవాటు పడ్డారన్న విషయాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచి ఫలితాలు ఉంటాయి. తల్లిదండ్రులు, అధ్యాపకులు ప్రోత్సాహం చాలా అవసరం. క్రమం తప్పకుండా కౌన్సిలింగ్కు వస్తే పూర్తిగా బయటపడతారు. తొలి దశలో శరీరంలో మాదకద్రవ్యాల విరుగుడుకు ఔషధ చికిత్స అవసరమవుతుందని డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

యాదాద్రి, వర్గల్ ఆలయాలకు భోగ్ సర్టిఫికెట్..తెలంగాణ టెంపుల్స్‌కు తొలిసారి దక్కిన గుర్తింపు

యాదాద్రి భువనగిరి , జనవరి 13: యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంతో పాటు వర్గల్ ఆలయానికి జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది. తొలిసారిగా తెలంగాణలోని రెండు ఆలయాలకు భోగ్ సర్టిఫికెట్ రావడం విశేషం. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్.ఎస్.స్.ఏ.ఐ) ప్రతి యేట జాతీయ సర్టిఫికెట్ 'భోగ్' (బ్లిస్ ఫుల్ హైజీన్ ఆఫరింగ్ టు గాడ్)ను అందిస్తుంది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం దేశంలోని 70 దేవాలయాలు సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా తెలంగాణకు రెండు సర్టిఫికెట్లు రావడం ఇదే మొదటిసారి.

కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక ఆడిట్ బృందం, యాదాద్రి, వర్గల్ దేవాయాలు సందర్శించి ఆలయాల్లో నైవేద్యం, అన్నప్రసాదాల నాణ్యత, కిచెన్ నిర్వహణ, ఆహారం తయారు చేసే విధానం, శుచి, శుభ్రత అంశాలపై పరిశీలన చేసింది. ఫుడ్ సేఫ్టీ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించ డంతో కేంద్ర బృందం భోగ్ గుర్తింపునకు రిఫర్ చేసింది.

ఈ సందర్భంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమల వర్ధన్‌రావు శనివారం ఆలయ అధికారులకు భోగ్ సర్టిఫికెట్ ను అందజేశారు. అంతకుముందు ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ప్రత్యేక నోడల్ అధికారిణి, అడిషనల్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి, అధికారులు ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తా

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): జర్నలిస్టుల సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని, నేను శక్తి వంచన లేకుండా సమస్యల పరిష్కరం కోసమే పనిచేస్తానని వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనిలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం టీయూడబ్ల్యూయుజే(టీజేఎఫ్ 143) యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదినారాయణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. తన చిరకాల వాంఛ అయిన సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణంను పూర్తి చేస్తానని చెప్పారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛ జీవితం అనుభవించేందుకు పూర్తి సహాయసహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి జానీపాషా, జిల్లా భాద్యులు అడపాల నాగేందర్, రామిశెట్టి విజేత, టౌన్ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్షులు యలమంద జగదీష్, సాయి, కాపర్తి నరేంద్ర, ఉత్కురం శ్రీను, బండి కుమార్, మంద వోహాన్ రావు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, పప్పుల వేణు, జీవన్ రెడ్డి, జక్కుల రమణ తదితరులున్నారు.

గంట్లకుంట ఏనే రామస్వామి జాతర పనులు ప్రారంభించిన సర్పంచ్

మహబూబాబాద్:పెద్దవంగర మండలంలోని గంట్లకుంట గ్రామంలో సంక్రాంతి పండుగ రోజు పెద్ద ఎత్తున జరిగే ఏనే రామస్వామి జాతర పనులను స్థానిక సర్పంచ్ చింతల భాస్కర్ ప్రారంభించారు.ఈ జాతరకు చుట్టూ రెండు మూడు జిల్లాల నుండి భక్తులు వస్తూ ఉంటారు.జాతరకు విచ్చేస్తున్న భక్తులకు రాకపోకలకు ఇబ్బందులు కాకుండా జెసిపి డోజర్ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను ప్రాంగణంలో ఉన్న పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాయవర్తి వెంకన్న,కారోబార్ పాల వెంకటసోములు, మిడతపెల్లి యాకయ్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ..

నిజామాబాద్, జనవరి 13: నిజామాబాద్ నగరంలో అయ్య ప్ప స్వామి మహా పడిపూజ కన్నుల పండువగా నిర్వహిం చారు. స్వామియే శరణం అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో శనివారం నగరంలోని మార్వాడి గల్లీలో అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ నివాస ప్రాంతమంతా మారువోగింది. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ కుమారులు కన్నె స్వామి ధన్ పాల్ వినయ్ కుమార్, ధన్ పాల్ ప్రణయ్ కుమార్, ఉదయ్ కుమార్ లు మణికంఠుడికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజను శనివారం వైభవంగా నిర్వహించారు.

శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు.అష్టాదశ కలశాలతో .. అయ్యప్ప స్వామికి పంచా మృతాభిషేకం చేసి కనుల పండుగగా అయ్యప్ప మహా పడిపూజను నిర్వహిం చారు. అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్ల మూలమూలలతో ప్రత్యేకంగా అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

-44వ జాతీయ రహదారిపై ఎర్రవల్లి చౌరస్తా సమీపంలో అదుపుతప్పి బోల్తా

-మంటల్లో చిక్కుకుని ఓ మహిళ సజీవ దహనం.. 12 మంది తీవ్రంగా గాయలు..

-మృతురాలు మెహిదిపట్నానికి చెందిన మాలతిగా గుర్తింపు

-గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ డిమాండ్

గద్వాల జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత హైదరాబాద్ నుంచి చిత్తూరు వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు 44వ జాతీయ రహదారిపై ఎర్రవల్లి చౌరస్తా సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఓ మహిళ సజీవ దహనమైంది. మంటల్లో చిక్కుకుని మరో 12 మంది తీవ్రంగా గాయ పడ్డా రు.వోల్వో బస్సు బోల్తా పడి అగ్నికి ఆహుతి అయిన సమాచారాన్ని అందుకున్న జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ హుటాహుటిన అక్కడికి చేరుకొని తన వంతు సహాయక చర్యలు అందించారు. ఇ ఘటన జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తా బెటాలియన్ ఎదురుగా శుక్రవారం అర్ధరాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి చిత్తూరు వేళుతున్న సమయంలో ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న తట్టే మహేష్ సంఘటన స్థలాన్నికి చేరుకుని పరిశీలించి, సంఘటనకు గల కారణాలను పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.గాయాల పాలైన క్షతగ్రతుల వివరాలు అడిగి వారికి నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అధికారులకు తట్టే మహేష్ కోరారు.చనిపోయిన వాళ్లను ఆదుకోవాలి డిమాండ్ చేసారు. ఆయన తో పాటు వీరేష్ కేకే ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని కర్నూలు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతులాలిని మెహిదిపట్నానికి చెందిన మాలతిగా గుర్తించారు. బస్సు మియాపూర్ నుంచి చిత్తూరు వెళ్తున్నదని చెప్పారు. ప్రమాద సమయంలో బస్సులో 32 మంది ఉన్నారని తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ఘటన జరిగినట్లు ప్రాథమిక నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొంగులేటి విజయ ప్రస్థాన ప్రత్యేక వీడియో ఆవిష్కరణ

ఖమ్మం, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాజకీయ ప్రస్థానంపై రైట్ చాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ 'శీనన్న శపథం' శీర్షికతో రూపొందించిన ప్రత్యేక వీడియోను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ...నిత్యం జనం మధ్య ఉండే పొంగులేటిపై కొన్నేళ్లుగా జరిగిన రాజకీయ కుట్రలు, వాటిని ఆయన అధిగమించి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన తీరును మెండెం కిరణ్ కుమార్ చక్కగా విశ్లేషించి చూపారని అభినందించారు. శీనన్నను అభిమానించే ప్రతి ఒక్కరూ మెచ్చేలా ఈ వీడియో ఉందని పేర్కొన్నారు.

రాజన్న సేవలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి

రాజన్న సిరిసిల్ల, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి దంపతులు దర్శించుకుని, పూజలు చేశారు అలాగే శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ మల్లేశం స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ సూపరిండెంట్ తిరుపతిరావు వారికి స్వామి వారి శేష వస్త్రాలను అందజేశారు.

వారి వెంట వెంట దేవస్థానం ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు, శాతవాహన యూనివర్సిటీ ఆడిట్ అధికారి రవీందర్, జోహార్ లాల్ నెహ్రూ విద్యాసంస్థల ఇన్చార్జ్ శ్రీకాంత్ శర్మ తదితరులు ఉన్నారు.

ఎంపీ.వద్దిరాజు సంక్రాంతి శుభాకాంక్షలు

ఖమ్మం, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): సంక్రాంతి పండుగ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో నివసిస్తున్న తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో శుభాకాంక్షలు చెప్పారు. ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు అభిలషించారు. పతంగులు ఎగరేసేవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్లపై పరుగెత్తవద్దని, ఒక భవనంపై నుంచి వేరే భవనాలపైకి గంతులేయడం, విద్యుత్ తీగలు, స్తంభాలకు దూరంగా ఉండాలని చిన్నారులు, యువతకు ఎంపీ రవిచంద్ర హితవు పలికారు.

బీఆర్ఎస్ లాకున్న దళితుల, మైనారిటీల పట్టాలు ఇవ్వాలి

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు

రాజన్న సిరిసిల్ల, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు కడారి రాములు సిపిఐలో నూతన పదిమంది శనివారం సిపిఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన సభ్యులకు సభ్యత్వం కార్డులు పంపిణీ చేశారు. అనంతరం కడారి రాములు మాట్లాడుతూ నాంపల్లి మైనార్టీ కులాలకు సిపిఐ హాయంలో సిహెచ్ రాజేశ్వర రావు ఇచ్చిన పట్టాలను టిఆర్ఎస్ పార్టీ లాక్కోవడం జరిగిందని అన్నారు. వెంటనే వారి పట్టాలు వారికి ఇవ్వాలని, తిప్పాపురం బూడిదికుంట్లో దళితులకు ఇచ్చిన జాగాలను లాక్కోవడం జరిగిందని అన్నారు.

మరిపెల్లిలో దళితులకు ఇచ్చిన జాగాలను లాక్కోవడం జరిగిందని, మరిమడ్ల కొండంచర్లో 80 ఎకరాలు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు సాగు చేసుకుంటున్న పట్టాలు ఇవ్వా లని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఐ జెండాలు పాతి, వారికి న్యాయం జరిగే విధంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సిపిఐ ఎల్లా దేవరాజ్, రూరల్ మండలం కార్యదర్శి శీలం నర్సయ్య, ఆకుల అనిల్, నరసయ్య రవీందర్, తదితరి నాయకులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి క్యాలెండర్ ను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వీరబ్రహ్మం క్యాలెండర్ ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టెక్సవో డీలర్ మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చింతోజు భాస్కర్, కార్యదర్శి ఈశ్ కుమార్, సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివాహనిశ్చితార్థ వేడుకలోపాల్గొన్న కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, జనవరి 13:(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం తీగల బంజర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు మంగమ్మ దంపతుల చిన్న కుమార్తె వివాహ నిశ్చితార్థ తాంబూలాల కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మార్కెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చ రామారావు, సురబి వెంకటప్పయ్య, పనితి సైదులు, కొనకంచి మోషే, శ్రీను, కమతం నాగేశ్వరావు, వెంకన్న, గోవిందరావు, నిఖిల్, అన్సర్, తదితరులు పాల్గొన్నారు.



"సమ్యక్ క్రాంతి" - సంక్రాంతి

పండుగ ప్రస్తావన:

సంక్రాంతి, సూర్యగమనం వలన కలిగే సమ్యక్ క్రాంతి! అయనం అంటే ప్రయాణం సూర్యుడు ఉత్తరం వైపు ప్రయాణించే సమయం కనుక ఆ కాలమంతా ఉత్తరాయణం. ప్రాపంచిక భ్రాంతి నుండి ఆంతరంగిక క్రాంతిని కోరుకునే సాధకుడికి, ఇది పుణ్యకాలం. ఈ సమస్త ప్రకృతిలో జరిగే పరిణామ స్ఫూర్తి సంక్రాంతి. మనం జీవిస్తున కాలంలో ఇది పంటల పండుగ, పెద్దల పండుగ, పెద్ద పండుగ, పశువుల పండుగ అన్నీ కలిపి కన్నుల పండుగ. మిన్నూ మన్నూ. వెలిగిపోయే సంక్రాంతి పండుగ. దక్షిణ భారతదేశంలోని, అనేక రాష్ట్రాల్లో వివిధ ఆచారాలతో సంక్రాంతిని జరుపుకుంటారు. ప్రతి ఏడాది ఈ పండుగ జరుపుకోవడానికి ముఖ్య కారణం. రైతన్నలే ఆరుగాలం శ్రమించిన పంట తమ చేతికి వచ్చాయనే ఆనందంతో రైతులు ఉంటారు. రైతన్నల ఇళ్లలో సిరులు కురిపించే సమయం కాబట్టి ఈ పండుగను వారి ఆనందాన్ని అందరితో పంచుకునేందుకు జరుపుకునే పండుగే సం క్రాంతి. సంక్రాంతి లక్ష్మి ఘల్లు ఘల్లుమంటూ ఇంటిలో అడుగుపెట్టి, ఇల్లంతా ధాన్యరాశులు కుప్పలు కుప్పలుగా నిండి విరాజిల్లుతూ ఉంటుంది. జరువబోవు సంవత్సరానికీ కూటికి లోటు లేకుండా చేసిన సంతోషాలు ఇచ్చే పండుగగా కూడా గుర్తింపు ఉంది. ఈ పండుగ రోజున గడపకు పసుపు పెట్టి... కుంకుమ పెట్టడం, వాకిట్లో ముగ్గులు వేసి.. వాటిలో ఆవు పేడ గొబ్బెమ్మలు పెట్టడం... ఇంట్లో పిండివంటలు, పరమాన్నం చేసి శ్రీమన్నారాయణుడిని ఆరాధించడం వలన అన్ని శుభాలు జరుగుతాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

పండుగ చరిత్ర :

ఈ పండుగ ఈ మధ్యనే ప్రారంభమైంది కాదు. ఈ పండుగకు 1000 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉందని చెబుతారు. సంక్రాంతి పండుగను ఆంధ్రప్రదేశ్ తో పాటు తమిళనాడులో కూడా నాలుగు రోజుల పాటు జరుపుకుంటారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి లేదా పొంగల్, మూడవ రోజు కనుమ (మట్ట పొంగల్) నాల్గవ రోజు ముక్కనుమ (కన్యా పొంగల్) గా ఘనంగా జరుపుకుంటారు. కొంతమంది సంక్రాంతి నుంచి తమకు కొత్త సంవత్సరం ప్రారంభమైంది అని కూడా అనుకుంటారు. మూడు రోజులకు మూడు ప్రత్యేకతలు ఉన్నాయి. భోగి రోజున తెల్లవారు జామునే భోగిమంటలను వేస్తారు. ఇంట్లో చిన్న పిలల్లు ఉంటె.. ఆ రోజు భోగి పళ్ళు కూడా పోస్తారు. రెండో రోజు సంక్రాంతి లేదా పెద్దల పండగ. ఈరోజు తమ పూర్వికులను స్మరించుకుంటారు. కొంతమంది బొమ్మల కొలువు కూడా ఏర్పాటు చేస్తారు. మూడవ రోజున శివునికి ఇష్టమైన నందిని పూజించడం ఆచారం. అందుకనే ఈ రోజు ఎద్దులను పూజిస్తారు. నాల్గవ రోజు అంటే చివరి రోజు ముక్కనుమ రోజున అమ్మవారిని పూజించి నైవేద్యం పెడతారు. సంక్రాంతి అన్నదాతకు ఆనందం ఇచ్చే పండగ. వచ్చే పంటలు కూడా బాగుండాలని కోరుకుంటూ సూర్యభగ వానుని పూజిస్తారు. పల్లె ప్రజలు ఆనందోత్సవా లతో 3 రోజులపాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి. ఇది ధనుర్మాసంలో వస్తుంది. అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే, సంక్రాంతి మాత్రం సూర్యగమనం ఆధారంగా జరుపుకుంటాం. సంక్రాంతి నాడు సూర్యుడు దక్షిణాయనం పూర్తి చేసుకొని ఉత్తరా యణంలోకి ప్రవేశించేటప్పుడు ఈ పండు గను జరుపుకుం టాం. అనగా మకర రాశిలోకి ప్రవేశించటం జరుగుతుంది. సంక్రాంతి ఉత్సవాలను కొందరు నెలరోజులపాటు జరుపుకుంటారు. దక్షిణ భారతదేశంలో ఈ పండుగను కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తో సహా ఆంధ్రప్రదేశ్ సెటిలర్స్ తెలంగాణాలో ఇతర రాష్ట్రాల్లో ఈ సంక్రాంతి పండగ రోజున సూర్య భగవానుడు ప్రత్యేక పూజలను అందుకు ంటాడు. ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటు తున్నాయి. ముఖ్యంగా పల్లెల్లో ఎక్కడ చూసినా సంక్రాంతి సందడి కనిపిస్తోంది. పల్లెలు కళకళలాడు తున్నాయి, కొత్త అల్లుళ్లు, ఆడపడుచులు, చుట్టాలు, మిత్రుల రాకతో గ్రామాల్లో సంక్రాంతి కళ నెలకొంది. వ్యాపారాలు, ఉద్యోగాల కోసం పట్నంబాట పట్టిన వారు తిరిగి స్వగ్రామాలకు చేరుకున్నారు. ప్రజలంతా అయినవారి మధ్య పండగ జరుపు కుంటండంతో పల్లెలన్నీ కోలాహలంగా మారాయి. మూడు రోజుల పాటు సందడిగా సాగననున్న సంక్రాంతి సంబరాల్లో రంగవల్లు లు, భోగి మంటలతో భోగిపండుకు స్వాగతం పలికిన తెలుగువారు. అలాగే మకర సంక్రాంతికి స్వాగతం పలుకుతూ పక్షం రోజులుగా గంగిరెద్దులు పల్లెల్లో సందడి చేస్తున్నాయి. ధనుర్మాసం కావడంతో ఉదయమే చేతిలో చెక్కలు, నుదుట నామాలు, మెడలో పూలదండలతో హరి దాసుల సంకీర్తనలు వినిపిస్తున్నాయి. మకర సంక్రాం తి, కనుమ పండుగల నేపథ్యంలో అంబరాన్నంటే సంక్రాతి సంబరాలు అంబరాన్నంటుతూన్నాయి.

సంక్రాంతి అంటే పుణ్యకాలం:

సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఆ తరువాత కుంభ, మీన, మేషవృషభ, మిథున రాశులలో కొనసాగినంత కాలము ఉత్తరాయణము. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయణము. కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన దగ్గరినుండి మొదలై, ఆ తరువాత సింహ, కన్య, తుల, వృశ్చికం, ధనూ రాశులలో కొనసాగినంత కాలము దక్షిణాయణము. మానసికమైన అర్చనకు, ధ్యానానికీ, యోగానికీ, దీక్షలకు, బ్రహ్మచర్యానికి, నియమ నిష్టలకు అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము దక్షిణాయణము. పన్నెండు నెలల సంవత్సర కాలములో ఆరు నెలల దక్షిణయణము దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయణ పుణ్య కాలము. సంక్రాంతి అంటే పుణ్యకాలం.

పిండి వంటలు, కొత్త బట్టలు:

ఇక గ్రామాల్లో ఎక్కడ చూసినా పిండివంటల ఘుమఘుమలే. సంక్రాంతి అంటే గుర్తుకు వచ్చే అరిసెలు, బూరెలు, గారెలు, బొబ్బట్లు, కాజాలు, సున్నుండలు, లడ్డూలు, పూతరేకులు, కజ్జికాయలు, జంతికలు, అప్పడాలు ఇలా ఒక్కో ఇంట్లో నాలుగైదు రకాల పిండివంటలు సిద్ధమవుతున్నాయి. ఇక కొత్తబట్టల సంగతి సరేసరే, ఏడాదంతా సంక్రాంతికి వేసుకునే కొత్తబట్టల గురించే ఆలోచిస్తారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రజలంతా హాయిగా షాపింగ్ చేసేశారు. ఎక్కడ చూసినా షాపింగ్ మాల్స్ కిటకిటలాడి పోతున్నాయి. సంక్రాంతి అంటే కొత్తబట్టలు ఉండాల్సిందే. దీంతో వ్యాపారులు కూడా భారీగానే అమ్మకాలు జరిపారు. కొన్ని ప్రాంతాల్లో గత ఏడాది కంటే రెట్టింపు వ్యాపారం జరిగింది.

పందెం కోళ్ల జోరు:

సంక్రాంతి అంటే రక్కున గుర్తొచ్చేది కోడి పందేలు. పందెం పుంజు బరిలో దిగనిదే సంక్రాంతి సందడి పరిపూర్ణం కాదు. ఎప్పటిలాగే కోడి పందేలు కూడా సందడిగా సాగుతున్నాయి. కోర్టు ఆంక్షలు, పోలీసుల హెచ్చరికలు ఉన్నా పందెం రాయుళ్లు మాత్రం వెనక్కితగ్గలేదు. ముఖ్యంగా తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భారీగా పందేలు సాగుతున్నాయి. కొన్నచోట్ల ప్రజాప్రతినిధులు దగ్గరుండి పందేలు నిర్వహిస్తున్నారు. తెలుగు ప్రజలంతా ఎక్కడ ఉన్నా ఈ పండుగను వేడుకగా జరుపుకుంటారు. లేదా ఎంత దూరంలో అయినా. విదేశాల్లో ఉన్నా సరే. ఈ పండుగకు సొంతూరుకు రావాలని ఆరాటపడతారు. అందరికీ అంత ప్రత్యేకం ఈ పండుగ. సంక్రాంతి అంటే మూడు రోజుల పండుగ. మొదటి రోజు భోగి, రెండో రోజు సంక్రాంతి, మూడో రోజు కనుమ ఇలా మూడు రోజు పాటు సందడి కనిపిస్తోంది. ఒక్కో రోజుకూ ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఈ ఏడాది జనవరి 14 నుండి 16 వరకు మూడు రోజులు సంక్రాంతి వేడుకలను జరుపుకుంటున్నారు. దక్షిణ భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ పండుగకు సంబంధించి ఒక ఆచారం ఉంది. ఈ ఆచారం ప్రకారం ప్రజలు తమ ఇళ్లలో పాత వస్తువులను తీసివేసి కొత్త వాటిని తీసుకువస్తారు. అంతేకాదు పేద ధనిక అనే తేడాలేదు... ప్రతి ఒక్కరూ తమ శక్తికి తగినట్లు కొత్త బట్టలను ధరిస్తారు. ఉత్తర భారతదేశంలో లోహ్రీ కి ఎంత ప్రత్యేకత ఉందో.. అదే విధంగా దక్షిణ భారతదేశంలో ఈ సంక్రాంతికి అంతే ప్రాముఖ్యత ఉంది. ఈ సంక్రాంతి పండగ రోజున సూర్య భగవానుడు ప్రత్యేక పూజలను అందుకుంటాడు దక్షిణ భారతదేశంలో అనేక రాష్ట్రాల్లో వివిధ ఆచారాలతో సంక్రాంతిని జరుపుకుంటారు. సంతోషాలు ఇచ్చే పండుగ కూడా అని గుర్తింపు ఉంది. రైతన్నల ఇళ్లలో సిరులు కురిపించే సమయం కాబట్టి ఈ పండుగను అలా అంటారు.

సంక్రాంతి పండుగ విశిష్టత ఏమిటీ.. ఆ రోజున చేయాల్సిన దానాలేంటో తెలుసుకుందామా.

సంక్రాంతి అంటే కొత్త వెలుగులు. ముఖ్యంగా సంక్రాంతి రోజున గాలిపటాల వేడుక నిర్వహించడం అనేది విధి. ఇక ఈ పండుగను పూర్వం, సంక్రాంతి అంటే కొత్త వెలుగులు. ముఖ్యంగా సంక్రాంతి రోజున గాలిపటాల వేడుక నిర్వహించడం అనేది విధి. ఇక ఈ పండుగను పూర్వం మన పెద్దలు దాదాపు 33 రోజలపాటు ఘనంగా జరుపుకునేవారు. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుతం ఈ పండుగను 8 రోజులపాటు మాత్రమే నిర్వహించుకుంటున్నారు. అయితే భగీరథుడు గంగను భూలోకానికి తీసుకువచ్చి, సాగరులకు శాప విమోచనం చేయించింది ఈ రోజే అని శాస్త్రాలు చెబుతున్నాయి. ఇక సంక్రాంతికి నెల రోజుల ముందు నుండే పండుగ వాతావరణం కనిపిస్తుంది. మకర సంక్రమణం అంటే పాత పోయి కొత్తదనానికి స్వాగతం పలికే రోజు అని అర్థం. ఈ పర్వదినాలలో విష్ణు మూర్తిని ఆరాధిస్తాం.

సంక్రాంతి రోజు ఏం చేయాలి?

సంక్రాంతి పండుగకు పంట కోతలు అయిపోయి ధాన్యం ఇంటికి వస్తుంది. దీంతో పొలాల్లో ఉండే క్రిమికీటకాలు ఇంట్లోకి రాకుండా వాకిళ్ళలో కళ్లాపి చల్లుతారు. ఆ తర్వాత ముగ్గులు వేసి అందులో రకరకాల రంగులు నింపి, వాటి మధ్యలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను పెడతారు. ఇక 'శ్రీమన్నారాయణుడి ప్రత్యక్షరూపం సూర్యభగవానుడు. సంక్రాంతి పర్వదినం రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి కొత్త దుస్తులను ధరించి సూర్యభగవానుడిని ఆరాధించాలి. ఆ తర్వాత ఆదిత్యహృదయం, సూర్యాష్టకం పారాయణం చేయాలి. ఇక ఇంట్లో ఉందే పెద్దవాళ్ళ ఆశీర్వాదం తీసుకోవాలి. ఈ రోజు సూర్యుడు సంక్రమణ జరిగే సమయంలో సత్యనారాయణ వ్రతం, సూర్యనారాయణ స్వామి వ్రతం చేస్తే పుణ్యం వస్తుందని చెబుతుంటారు. అలాగే ఉదయం 7.30 నుంచి 9 గంటల సమయంలో ఈ వ్రతాలను చేయడం వలన అన్ని శుభాలు కలిగి, భక్తుల కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు.

ఆరోజున చేయాల్సిన ధానాలు..

సంక్రాంతి రోజున మన పూర్వీకులను పూజించడం ఆనవాయితీ. ఈరోజున సూర్యుడు సంక్రమణ సమయంలో పితృదేవతలకు తర్పణాలు, దేవతలు, పితృదేవతలకు దానాలు చేయాలి. సంక్రాంతి పర్వదినంనాడు భూదానం, సువర్ణదానం, వెండిదానం, అన్నదానం, పుస్తకదానం, బియ్యం, పప్పు, ఉప్పు, గుమ్మడికాయ వంటి నిత్యావసర వస్తువులను దానం చేస్తే మంచి ఫలితాలు కలుగుతాయి. అలాగే ఆరోజున పితృదేవతలకు ఆరాధించడం వలన కుటుంబానికి మంచి జరుగుతుంది. సంవత్సరంలో ప్రతి రవి సంక్రమణానికి పితృదేవతలకు తర్పణాలు చేయలేని వారు మకర సంక్రాంతి రోజున నల్ల నువ్వులతో పితృదేవతలకు తర్పణాలిస్తే, సంవత్సరంలో వచ్చే అన్ని సంక్రాంతులకు ఇచ్చినట్టేనని మన పూర్వికులు చెబుతుంటారు. ఇక మనమంతా సంక్రాంతి సంబరాలు జరుపుకోందామా! మీ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

సర్వేజనాః సుఖినోభవంతు!

-శారద శృంగేరి
9490 26 1119

సంక్రాంతి--కొత్త కాంతి

ఆకాశం వాకిళ్ల మీద
ఇంద్రధనుస్సు రంగులతో,
చుక్కల ముగ్గులు వేయంగా
పచ్చ బంతి పూలు ,కొత్త ధాన్యానికి
హారతి పట్టంగా,
వచ్చింది సంక్రాంతి
మకర సంక్రమణ తో తెచ్చింది కొత్త కాంతి
ఏడు గుర్రాలెక్కిన సూరీడు తిరిగి తెచ్చిన,
ఎర్రని వర్ణం,,ప్రకృతి కాళ్లకు దిద్దిన
పారాణిలా పూసింది.
నిండు లోగిలి పండు వెన్నెలై
గొబ్బిళ్ళ తో నిండిన వాకిళ్లు
ఎగిరే పతంగులై
హరిదాసు,గంగదోలు ఆశిష్యులతో
భోగి మంటల వెచ్చదనంతో
పండుగ వచ్చింది ప్రభోదాల
శోభతో
కొత్త బియ్యం పొంగలి రుచి,
కొత్త తోరణాలు ద్వారములకు పేర్చి
పసిడి పంటా,ప్రతి ఇంటా పరిఢవిల్లి,
పశు సంపద పాడితో వర్ధిల్లి.
పందెం కోళ్ల పొట్లాటలు
అందరం ఒకటైన గొబ్బిళ్ళ ఆటలు
ఒడిసి పట్టుకుంది వన్నె చిన్నెలా సంక్రాంతి,
వెల్లువలా ఒడిలో
ఒదిగింది కొత్త కాంతి

-డా.సముద్రాల శ్రీదేవి
9949837743

సం'క్రాంతి'

పల్లె పిలుస్తుంది పల్లె పిలుస్తోంది
పండగ నాటికి చేరుకోమని పల్లె పిలుస్తుంది
పండగ చేసుకుందామని పల్లె పిలుస్తోంది
తెలుగు వారి నిండైన పండుగకు పల్లె పిలుస్తోంది
తన వెలుగులు చూసి పొమ్మని పల్లె పిలుస్తోంది.

జనులంతా స్వగ్రామాలకి పయనం
ఆత్మీయులతో చేసే అనుబంధపు సంబరం
అల్లంత దూరం నుండే ఆహ్వానం పలికే గాలిగోపురం.

కష్టాలను దహించి భోగాలనిచ్చే "భోగి" మంటలు
ముద్దులొలికే చిన్నారుల బోసినవ్వుల భోగి పళ్ళు
పల్లె మనసు లోగిళ్ళలో ఆత్మీయుల కౌగిళ్ళు.
మట్టి వాసనతో ప(పు)లకరించే పంటపొలాలు
స్వచ్ఛమైన మనస్సుతో మురిసె మనుషులు
వెలవెల పోయే పట్నపు రోడ్లు
కళకళలాడే పల్లెల అరుగులు.

గుమ్మడిపూల గొబ్బెమ్మల ముగ్గుల వాకిళ్ళు
పసుపు, కుంకుమలతో ఆహ్వానం పలికే ముంగిళ్ళు
పుడమి పులకించే రంగురంగుల రంగవల్లులు
ఇంటింటా ఘుమఘుమల పిండి వంటలు.
ఆకాశాన్నంటే ఆనందాల హరివిల్లుల గాలిపటాలు.

ఆదిత్యుడి మకర సంక్రమణ గమనం
దేవుళ్ళంతా రాత్రి వీడి పగటికి చేరే తరుణం
సస్యలక్ష్మి ఇంటికి చేరు సమయం
కనుక "సంక్రాంతి" మనకు పర్వదినం.

కొత్తధాన్యపు కమ్మని పొంగళ్ళు
నోరూరించే నువ్వుల నేతి అరిసెలు
గడప గడపన తియ్యని చెరకు గడలు
పులగం,చిక్కుడు,గుమ్మడికాయ వంటకాలు.

హరిదాసుల హరినామ స్మరణలు
గంగిరెద్దుల గిట్టల చప్పుళ్ళు
అంబను పలికించే బుడబుక్కలోడు
జంటసన్నాయి మేళతాళాలు
జంగందేవరలు,కాటిపాపల మాయాజాలం
మరచిపోని మధురస్మృతులు
కొత్త బట్టల కళకళలు
పట్టు పరికిణీల మిలమిలలు
పసిడికాంతుల తళతళలు
మీసం తిప్పు పట్టు పంచెలు
సంస్కృతి ఉట్టిపడే సాంప్రదాయాలు
ముద్దులొలికే ముద్దుగుమ్మలు
వయ్యారి మల్లెపూల వాలుజడలు
సందడి చేసే ముప్పల పట్టీలు
వదినా మరదళ్ళ కబుర్లు
పట్టు పావడాల కోలాటాలు
బొమ్మల కొలువుల పేరంటాలు
ధాన్యపు రాశుల సంక్రాంతి లక్ష్ములు
ఇష్ట దైవ పూజలు, పెద్దవారి స్మృతులు
"కనుమ" మినప గారెల కరకరలు
బావ మరదళ్ళ మాటల గిల్లికజ్జాలు
కొత్త అల్లుళ్ళ కొంగొత్త సందళ్లు
పూజలందుకునే రైతు నేస్తాలు
కాలు దువ్వే కోడిపుంజులు
కోలాహలంగా ఎడ్ల పందాలు
ఇదే మా పల్లెటూరి ....
సంక్రాంతి సంబరాలు

-ధూళిపాళ్ళ మాధవికిషోర్
9949735253

అరుదైన అవార్డుకు పొందిన లయన్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి

సేవా రంగంలోనే అత్యంత పెద్దదైన అంతర్జాతీయ లయన్స్‌లో గత 20 ఏండ్లుగా నిస్వార్థ, సమాజహిత సేవలను అందిస్తున్న శాతవాహన లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యుడు లయన్ కెప్టెన్ డా: బుర్ర మధుసూదన్ రెడ్డిని ప్రతిష్టాత్మక "మైల్‌స్టోన్ చెవరాన్ అవార్డు" వరించడం సముచితంగా ఉందని క్లబ్ నాయకులు అన్నారు. రసాయనశాస్త్ర సహ-ఆచార్యులు, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, ఎన్‌సిసి కంపెనీ కమాండర్, లయన్స్ జిల్లా అదనపు కార్యదర్శి, కవి, పాఠ్యపుస్తక రచయిత, కాలమిస్టు, కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ శిక్షణా కేంద్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ట్రేయినర్, తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం అధ్యక్షుడు, వ్యక్తిత్వ వికాస నిపుణులు లాంటి బహుముఖ రంగాల్లో తన సత్తా చాటుతూ గత నాలుగు దశాబ్దాలుగా ఎన్నో సన్మానాలు, పురస్కారాలు, ప్రసంశలు పొందిన లయన్ మధుసూదన్ రెడ్డికి అంతర్జాతీయ లయన్స్ సంస్థ అధ్యక్షురాలు లయన్ డా పట్టి హిల్ ఎంపిక చేసిన పంపించిన "మైల్‌స్టోన్ చెవరాన్ అవార్డు"ను జిల్లా గవర్నర్ లయన్ హనుమాండ్ల రాజిరెడ్డి అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కెబినెట్ సెక్రెటరీ లయన్ ఎం వి రమణారెడ్డి, క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోషాధికారులు లయన్ వై శేఖర్ రావు, లయన్ ఎం మహెందర్, లయన్ కె సత్యం, పూర్వ రీజియన్ చైర్మన్లు లయన్ కె రాజెందర్ రెడ్డి, లయన్ ఎన్ ప్రసాద రావు, లయన్ బి నర్సింగ రావు, లయన్ ఇనుగుర్తి రమేష్, ఆర్‌సి లయన్ జి లక్ష్మయ్య, జెడ్‌సి లయన్ సంపత్ కుమారి, పూర్వ జోన్ చైర్మన్లు లయన్ వి జగదీశ్వరాచారి, లయన్ జె సి ప్రకాష్, లయన్ ఎం సత్యనారాయణ రావు, గౌరవ పూర్వ అధ్యక్షులు, ప్రాథమిక సభ్యులు లయన్ బుర్ర మధుసూదన్ రెడ్డిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

సంక్రాంతి శోభ

వచ్చింది సంబరాల సంక్రాంతి పండుగ!
ఊరంతా ఉత్సాహం నింపగా!!
నట్టింట బంధుజన సందోహం నిండుగా!
ఇంటింటా గాదుల్లో ధాన్యాలే నిండగా!!
ప్రతి ఇంట భోగ భాగ్యాలే వెలసిల్లగా!!!
వచ్చింది నవ్య సంక్రాంతి పండుగ!
ఊరంతా నూతనోత్తేజమే రగిలించగా!
ఊరూ వాడా రంగ వల్లులే వెలయగా!
కూడళ్లలో భోగి మంటలే మింటికెగయగా!
ముంగిళ్లలో ముచ్చటగా గొబ్బెమ్మలే మెరియగా!
కన్నెపడచుల ఆటపాటలే ముచ్చటగొలపగా!
వచ్చింది ముచ్చటైన సంక్రాంతి పండుగ!
ఊరంతా ఉల్లాసం మనసుల నింపగా!!
అలికిన అరుగులు, ముంగిట పందిళ్ళు!
కొత్తగా వేసిన వెల్లలతో మెరిసే లోగిళ్ళు!
పసుపు పారాణి జిలుగులతో ముంగిళ్లు!
పచ్చని తోరణాలతో ముస్తాబైన వాకిళ్లు!
పిల్లాపాపలతో ఊరు చేరిన అల్లుళ్లు!
బావా మరదళ్ళ సరదా పరిహాసాల సందళ్ళు!
ఘుమఘుమలాడే పిండివంటల ఊరింపులు!
పసందైన విందులు, ఆటపాటల మేళవింపుగా!!
వచ్చింది మురిపాల సంక్రాంతి పండుగ!
మనసులనంతా మమతలతో ముంచగా!!
గంగిరెద్దు మేళాల సన్నాయి వాద్యాలే హోరెత్తగా!
డూడూ బసవన్నల విన్యాసాల కనువిందుగా!
కొమ్మదాసరుల హాస్యచతురోక్తులు సందడి చేయగా!
హరిదాసుల హరినామ స్మరణలతో ఊరే పులకించగా!
వచ్చింది సాంప్రదాయ సంక్రాంతి పండుగ!
జాతి సంస్కృతులనే మేల్కొలపగా!!
పాలిచ్చే పశువులకు పచ్చిక మేతతో,
పని చేసే కోడెలకు మెండుగ దాణాతో,
రైతన్నలు మక్కువ తీర, మచ్చిక తో పెంచగా!
శ్రమజీవులకు సుఖసంతోషాలే పంచగా!
వచ్చింది పల్లెసీమల అసలైన సంక్రాంతి పండుగ!
మూగజీవుల శ్రమశక్తి సామర్థ్యాలే మెచ్చగా!!
కోడిపందాల జల్సారాయుళ్ళ కేరింతలతో,
గాలిపటాలు నింగికి ఎగరేసే కుర్రకారు హుషారుతో,
కోడెల ఎడ్లబండ్ల పరుగు పందాల హోరుతో,
గొఱ్ఱె పొట్టేళ్ల ఢీలతో, మత్తెక్కించే విలాసాల జోరుతో,
ఏడాదికి సరిపడా సరదాల ముగింపుగా!
ముగిసె మూణ్ణాళ్ల సంబరాల సంక్రాంతి పండుగ!
మరో ఏటి వరకు తీపి జ్ఞాపకాలనే మిగల్చగా!!



-సూర్యం గోపరాజు

పిల్లలకు భోగి పండ్లు ఎందుకు పోస్తారు.. దాని వెనుక ఉన్న కారణమేంటి..

మకర సంక్రాంతి ముందు రోజు జరుపుకొనేదే భోగి పండుగ. ఇది ముఖ్యంగా వ్యవసాయం ఆధారంగా జీవనం సాగించే రైతుల పండుగ. ప్రతి లోగిలీ ధాన్యరాశులతో కళకళలాడుతూ దర్శనమిస్తుంది. గతంలో అనుభవించిన కష్టాలకు ముగింపు పలుకుతూ 'భోగి'తో భోగ భాగ్యాలను తమ జీవితంలోకి ఆహ్వానిస్తారు. గోదాదేవి రంగనాథుణ్ని చేపట్టిన రోజు కూడా ఇదే.

భోగి నాడు చిన్నపిల్లలకు భోగి పండ్లు పోసే సంప్రదాయం ఉన్నది. రేగు పండ్లను తల మీద పోయడం వల్ల పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోయి నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని భావిస్తారు. తల పైభాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లల్లో జ్ఞానం పెరుగుతుందని ఒక నమ్మకం. రేగుపండ్లు, చెరకుగడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణేలను భోగి పండ్లుగా వాడతారు. రేగు పండ్లకు బదరీఫలాలని పేరు. శివుణ్ని ప్రసన్నం చేసుకోవడానికి నర, నారాయణులు బదరికావనంలో తపస్సు చేస్తుండగా, వారి తలల మీద దేవతలు బదరీ ఫలాలను కురిపించారట. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగి పండ్లను పోసే సంప్రదాయం ఏర్పడిందని చెబుతారు. ఎరుపు రంగులో ఉండే రేగు పండ్లను సూర్యుడికి ప్రతీకగా భావిస్తారు. అలా ఆదిత్యుడి ఆశీస్సులు పిల్లలకు లభిస్తాయని భోగిపండ్లు పోస్తారు.

వైసీపీకి పార్లమెంట్ సభ్యుడు బాలశౌరి పార్టీకి రాజీనామా

అమరావతి జనవరి 13 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ప్రముఖుల రాజీనామాలు, చేరికలతో రాజకీయ ముఖచిత్రం రోజురోజుకూ మారుతున్నాయి. తాజాగా మచిలిపట్నం వైసీపీ పార్లమెంట్ సభ్యుడు బాలశౌరి పార్టీకి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన మార్పులు, చేర్పుల కారణంగా టికెట్ రాని ఆశావాహులు నిరాశతో వైసీపీకి రాజీనామాలు చేస్తున్నారు. తనకు రెండోసారి పోటీకి వైసీపీ అవకాశం ఇవ్వడం లేదన్న సమాచారంతో మనస్తాపానికి గురై పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

కొత్త సంవత్సరం వేళ ఢిల్లీ మెట్రోకు ప్రయాణికుల తాకిడి.. ఆరేండ్లలో రికార్డుస్థాయి రైడర్‌షిప్..!

హైదరాబాద్, జనవరి 13:నూతన సంవత్సరం తొలి రోజున ఢిల్లీ మెట్రోకు ప్రయాణికులు రికార్డు సంఖ్యలో పోటెత్తారు. ఢిల్లీ మెట్రో రైల్ సర్వీసులు ప్రారంభమైన నాటి నుంచి గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతగా ప్రయాణికులు ఈసారి మెట్రో సేవలను వినియోగించుకున్నారు. తాజాగా ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఆఖీఓఅ) వెల్లడించిన నివేదిక ప్రకారం.. 2024 జనవరి 1న ఒకేరోజు 67.47 లక్షల మంది మెట్రో రైళ్లలో ప్రయాణించారు.

అంతకుముందు అంటే 2023 జనవరి 1న 49.16 లక్షల మంది ఢిల్లీ మెట్రో సేవలను వినియోగించుకున్నారు. అదేవిధంగా 2022 జనవరి 1న 23.66 లక్షల మంది, 2020 జనవరి 1న 55.26 లక్షల మంది, 2019 జనవరి 1న 50.16 లక్షల మంది ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. అత్యంత తక్కువ రైడర్‌షిప్ 2021 జనవరి 1న నమోదైంది. కరోనా లాక్‌డౌన్ అనంతరం జరిగిన తొలి న్యూఇయర్ సెలబ్రేషన్ కావడంతో ఆ ఏడాది కేవలం 18.07 లక్షల మంది మాత్రమే ఢిల్లీ మెట్రో రైళ్లలో ప్రయాణించారు.

కాగా, ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఢిల్లీ మెట్రో స్టేషన్‌లలో భారీగా ప్రయాణికుల క్యూలైన్‌లు దర్శనమిచ్చాయి. రాజీవ్ చౌక్, పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రెటేరియట్ రైల్వేస్టేషన్‌లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. అదేవిధంగా 2023 ఆఖరి రోజైన డిసెంబర్ 31న కూడా ఢిల్లీ మెట్రోలో ప్రయాణించిన వారి సంఖ్య భారీగానే ఉన్నది. ఆ రోజు ఏకంగా 48.46 లక్షల మంది మెట్రో సేవలను వినియోగించుకున్నారు.

పోస్టుకార్డు కథల పోటీ

సాహితీకిరణం గౌరవ సంపాదకులు గుదిబండి వెంకటరెడ్డి 83వ జన్మదినం సందర్భంగా సాహితీకిరణం ఆధ్వర్యంలో పోస్టుకార్డ్ కథలపోటీ నిర్వహిస్తున్నారు. కనుక ఏ ప్రాంతంలో ఉన్న తెలుగు రచయితలైనా సరే, అందరూ ఈ కథలపోటీలో పాల్గొని.. మంచ